ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ఆదివారం 45జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 275 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహాకుంభాభిషేక మహోత్సవానికి సీఎంకు ఆహ్వానం..



# రైతు భరోసా 12 వేలు

**హైదరాబాద్, జనవరి 4 (అక్షరం న్యూస్):**
రైతు భరోసా పథకం కింద రైతులకు ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. దీంతోపాటు భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఈ మూడు పథకాలను ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలు చేస్తామని ప్రకటించారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సచివాలయంలోని క్యాబినెట్ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన దాదాపు మూడు గంటలపాటు

- ఎకరానికి సీజన్‌కు రూ.6 వేల చొప్పున చెల్లింపు
- సాగు యోగ్యమైన భూములన్నింటికీ వర్తింపు
- భూమి లేని రైతు కుటుంబాలకు ఏటా 12 వేలు
- 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా పథకం
- రేషన్ కార్డులు లేనివారికి నూతన కార్డులు
- ఈ 3 పథకాలు ఈ నెల 26 నుంచి అమల్లోకి
- వ్యవసాయ యోగ్యం కాని భూమికి భరోసా ఇవ్వం
- గతంలో 'ధరణి' వల్ల కొన్ని భూములకు అందింది
- రెవెన్యూ సిబ్బంది గ్రామాలవారీ వివరాల సేకరణ
- క్యాబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సీఎం



# హైడ్రా మరో కీలక నిర్ణయం.

గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు..ప్రతీ సోమవారం ఫిర్యాదుల స్వీకరణ




## పోలవరం ప్రాజెక్ట్ ముంపుపై

# అధ్యయనం..

## అధికారులకు రేవంత్ ఆదేశం



## భారత్‌లో మత విద్వేష మంటలు

ప్రపంచంలోనే అత్యంత తీవ్రం.. 198 దేశాల్లో భారత్‌కు తొలిస్థానం
తర్వాతి స్థానాల్లో నైజీరియా, సిరియా, పాకిస్థాన్
వెల్లడించిన ప్యూ రీసెర్చ్ సెంటర్



న్యూఢిల్లీ, జనవరి 4: సామాజిక జీవనంలో మతవిద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని ప్యూ రీసెర్చ్ సెంటర్ తాజా నివేదిక వెల్లడించింది. 2022 సంవత్సరంలో మొత్తం 198 దేశాల్లో పరిస్థితులను అధ్యయనం చేసిన ప్యూ సంస్థ తాజాగా ఆ వివరాలతో ఒక నివేదికను విడుదల చేసింది. 'సామాజిక వర్గాల మధ్య శత్రుత్వ భావన' (ఎస్‌హెచ్‌ఐ) ఇండెక్స్‌లో గరిష్ఠంగా 10 పాయింట్లకుగాను భారత్ 9.3 పాయింట్లతో తొలి స్థానంలో ఉందని ఈ నివేదిక తెలిపింది. తర్వాత స్థానాల్లో వరుసగా నైజీరియా (8.7), సిరియా (8.1), పాకిస్థాన్ (7.9), ఇరాక్ (7.8), ఈజిప్టు (7.4), ఆఫ్ఘనిస్థాన్ (7.3)

## లోయలో పడిన ఆర్మీ వాహనం

కశ్మీర్‌లో నలుగురు సైనికుల మృతి, ముగ్గురికి గాయాలు



## హెచ్‌ఎంపివి వైరస్

జాగ్రత్తలు పాటించాలంటూ వైద్య శాఖ ఆదేశం



# రైతు భరోసా 12 వేలు

మంత్రివర్గ సమావేశం జరిగింది.

అనంతరం క్యాబినెట్ భేటీ వివరాలను మంత్రులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాకు వివరించారు. సీఎం మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఈ నూతన సంవత్సరంలో మంచి జరగాలని, ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లోభాగంగా 'రైతు భరోసా' ఒకటి. దీనిపై ఎవరికి వారే ఊహించుకుని రకరకాల సమాచారంతో రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ఆ గందరగోళాన్ని దూరం చేస్తూ రైతులకు ఒక శుభవార్త వినిపించాలని నిర్ణయించాం. 'రైతు భరోసా' పథకం కింద వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ పెట్టుబడి సాయం అందజేస్తాం. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా రూ.10 వేలు ఇస్తే.. మా ప్రభుత్వ ప్రజా పాలనలో ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించింది" అని సీఎం రేవంత్ వివరించారు.

భూమి లేనివారికి ఏడాదికి రూ.12 వేలు

తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుని జీవించే భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున సాయం చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు చెప్పారు. రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన కార్డులు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకాలన్నీ ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

అలాంటి భూములకు రైతుభరోసా ఇవ్వం

వ్యవసాయ యోగ్యంకాని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "రాళ్లు, రప్పలు, గుట్టలు ఉన్న భూములు, రోడ్లు, మైనింగ్ కింద పోయిన భూములకు, నాలా కన్వర్షన్ కింద రియల్ ఎస్టేట్‌గా మారిన భూములకు, పరిశ్రమలకు తీసుకున్న భూములకు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసాను వర్తింపజేయం. ఇందులో ఎలాంటి గందరగోళ ఉండాల్సిన పనిలేదు. దీనికి సంబంధించి మా రెవెన్యూ అధికారులు గ్రామాలవారీగా సమాచారాన్ని సేకరించి, గ్రామసభల ద్వారా ప్రజలకు వివరిస్తారు. పరిశ్రమలుగా, రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిన, ప్రభుత్వం సేకరించిన భూములకు ఇకపై రైతు భరోసా ఇవ్వడం జరగదు. గతంలో ధరణి లోపాల వల్ల ఇలాంటి కొన్ని భూములకు కూడా రైతుబంధు సొమ్ము అందింది. ఇలాంటి భూముల విషయంలో ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి ఆ వివరాలు అందించడం ద్వారా సహకరించాలని కోరుతున్నాను. ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, వెసులుబాటును దృష్టిలో పెట్టుకుని గతంలో రైతుబంధు కింద ఇచ్చిన రూ.10 వేల నుంచి మా రైతు భరోసా కింద రూ.12 వేలకు పెంచాం.

అదే విధంగా భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు కూడా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం, పేదలకు పంచడం అనే భావనతో.. ఎంత వెసులుబాటు ఉంటే అంత వెసులుబాటుతో రైతులకు మేలు చేయాలన్నదే మా ఆలోచన. ఈ పథకాలను జనవరి 26 నుంచి అమలు చేయాల్సి ఉన్నందున.. ప్రస్తుతం అధికారుల వద్ద ఉన్న సమాచారం మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. గతంలో ఏం జరిగిందో వెనక్కి వెళ్లి చూస్తే... కేసీఆర్ కుటుంబం వెయ్యి సంవత్సరాల జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుంది. వాటికంటే భవిష్యత్తులో నిజమైన రైతులకు మేలు చేయాలన్నదే మా ప్రభుత్వ విధానం. వ్యవసాయ యోగ్యమైన ప్రతిఎకరాకు రైతుభరోసా వస్తుంది"అని అన్నారు.

'పాలమూరు-రంగారెడ్డి'కి జైపాల్‌రెడ్డి పేరు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్ర మంత్రి, దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అంతేకాకుండా జూరాల నుంచి కృష్ణా జలాలను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు తరలించడానికి వీలుగా కొత్తగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న మార్గాలు, ప్రత్యామ్నాయాలను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణుల కమిటీని నియమించాలని నిర్ణయం తీసుకుంది. ఎక్కడ నీటి లభ్యత ఉంది, ఎక్కడి నుంచి ఎంత నీటిని తీసుకునే వీలుంది, ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మించాలి.. అనే విషయాలతోపాటు ఇప్పుడున్న ప్రాజెక్టులకు మరింత నీటిని తీసుకునే సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేస్తుంది. ఇక సంగారెడ్డి జిల్లాలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టు కాలువకు మాజీ మంత్రి సిలారపు రాజనర్సింహా పేరు పెట్టాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి ఉపనది అయిన మంజీరాపై 30 టీఎంసీల సామర్థ్యంతో 1979లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా.. 1989లో నిర్మాణం పూర్తయింది.

కారుణ్య నియామకాలకు మోక్షం..

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర క్యాబినెట్ శనివారం ఆమోదం తెలిపింది. మొత్తం 588 కారుణ్య నియామకాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ శాఖలో పనిచేస్తూ అనారోగ్యం, ఇతర కారణాలతో 588 మంది సిబ్బంది మరణించగా.. వారి కుటుంబ సభ్యులకు ఆ ఉద్యోగాలు కల్పించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందుకు మంత్రి సీతక్క ఎంతో కృషి చేశారంటూ కారుణ్య నియామకం పొందే అభ్యర్థులు ఆమెకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ములుగు జిల్లా కేంద్రాన్ని మునిసి పాలిటీగా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీగా ఉన్న ములుగును మునిసిపాలిటీగా మారుస్తూ 2022లోనే అసెంబ్లీ తీర్మానం చేసినా.. బిల్లులో పలు లోపాలు ఉండడంతో నాటి గవర్నర్ ఆమోదించలేదు. ప్రస్తుత మంత్రివర్గం ఆ బిల్లును రీకాల్ చేసి ఆమోదం తెలపడంతో ములుగు మునిసిపాలిటీగా అవతరించేందుకు మార్గం సుగమమైంది. దీంతోపాటు ప్రస్తుతం మునిసిపాలిటీగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణాన్ని మునిసిపల్ కార్పొరేషన్‌గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను కలిపి కొత్తగూడెం కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయనున్నారు.

నార్లాపూర్ రిజర్వాయర్ అంచనాల సవరణకు ఆమోదం

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన 6.4 టీఎంసీల సామర్థ్యం కలిగిన నార్లాపూర్ రిజర్వాయర్ సవరణ అంచనాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలుత రూ.884 కోట్లతో దీన్ని చేపట్టగా.. ఆ తర్వాత రూ.1448 కోట్లకు సవరించారు. తాజాగా రూ.1784 కోట్ల సవరణ అంచనాలకు ఆమోదముద్ర వేశారు. ఇదే పథకంలోని ప్యాకేజీ-3 నార్లాపూర్ నుంచి ఏదులకు నీటిని తీసుకెళ్లే ఓపెన్ కెనాల్ సవరణ ప్రతిపాదనలు నిబంధనల ప్రకారం లేని క్రమంలో.. మంత్రివర్గం వాటిని తిరస్కరించింది. మరోవైపు డిండి ఎత్తిపోతల పథకంలో రూ.1788.89 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుంచే నీటిని తరలించే(ఏదుల-డిండి) అలైన్‌మెంట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకంలో ఏదుల నుంచి శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించనున్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ ముంపుపై అధ్యయనం..

%హైదరాబాద్ %-% ఏపీలో గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది రేవంత్ రెడ్డి. ఈ మేరకు అధ్యయనం బాధ్యతలను ఐఐటీ హైదరాబాద్‌కు అప్పగించింది. నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి నేడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణం నేపథ్యంలో రాష్ట్రంపై ప్రభావం ఎంత మేరకు పడుతుందో తెలుసుకునేందుకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో నివేదిక తయారు చేయించాలని సీఎం ఆదేశించారు. నెల రోజుల్లోగా సమగ్ర నివేదిక తయారు చేయాలని చెప్పారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.

పోలవరంతో భద్రచలంకు ముప్పు ..

పోలవరం నిర్మాణంతోమేఖ్యంగా భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన సమయంలో భద్రాచలం వద్ద ముంపునకు గురైనట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఇక ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టుపై ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిందని వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎంకు అధికారులు తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ఆదేశించారు రేవంత్.

# హైడ్రా మరో కీలక నిర్ణయం.

హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. ఈ మేరకు సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి సోమవారం హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించనున్నారు.

ఈ గ్రీవెన్స్ సెల్ ఎల్లుండి (జనవరి 6) నుంచి ప్రారంభం కానుండగా%ఔ% ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భోజన విరామంతో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది.

ప్రజలు తమ ఫిర్యాదులతో పాటు సలహాలు ఇచ్చినా స్వీకరిస్తామని హైడ్రా కమిషనర్ తెలిపారు. ఫిర్యాదుతో పాటు పూర్తి వివరాలు అందజేయాలని సూచించారు. హైడ్రా గ్రీవెన్స్ సెల్ ఫిర్యాదులపై ఏమైనా సందేహాలు ఉంటే 040 %-% 29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ !
అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది.

ఇక, గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది.

# భారత్‌లో మత విద్వేష మంటలు

నిలిచాయి. 7.2 పాయింట్లకన్నా ఎక్కువ ఉన్న దేశాలను సామాజిక అశాంతి అత్యధిక స్థాయిలో నెలకొన్న దేశాలుగా ప్యూ సంస్థ వర్గీకరిస్తుంది. మతం కారణంగా ఒక వర్గం ప్రజల్ని వేధింపులకు గురి చేయటం, మూకదాడులు జరపటం, ఉగ్రవాదం, మిలిటెంట్ చర్యలు, మతమార్పిళ్లపై ఉద్రిక్తతలు, మతపరమైన సంకేతాలు, వేషధారణపై ఆంక్షలు వంటి అంశాల ప్రాతిపదికన ఎస్‌హెచ్‌ఐ ఇండెక్స్‌లో దేశాలకు స్కోరు కేటాయిస్తారు. ఒక నిర్దిష్ట మతంపై లేదా కొన్ని మతాలపై ప్రభుత్వం నిర్బంధం విధించే అంశం ఆధారంగా ప్యూ సంస్థ జీఆర్‌ఐ అనే మరో ఇండెక్స్‌ను రూపొందించింది. ఈ ఇండెక్స్‌లో భారత్ పరిస్థితి కొంత మెరుగ్గానే ఉన్నట్లు తెలిపింది.

జీఆర్‌ఐ ఇండెక్స్‌లో 10 పాయింట్లకుగాను భారత్‌కు 6.4 స్కోరు చేసింది. 6.6 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు ఉన్న దేశాలను అత్యధిక ప్రమాదంలో ఉన్న దేశాలుగా ప్యూ వర్గీకరిస్తుంది. వీటిలో 8.4 పాయింట్లతో ఈజిప్టు తొలిస్థానంలో నిలవగా.. తదుపరి స్థానాల్లో ఆఫ్ఘనిస్థాన్ (8.2), ఇరాన్ (8.2), సిరియా (7.9), ఇండొనేషియా (7.9) ఉన్నాయి. ఎస్‌హెచ్‌ఐ, జీఆర్‌ఐ ఇండెక్స్‌లు రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటే.. 25 దేశాల్లో పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలిపింది. వాటిలో భారత్, నైజీరియా, సిరియా, పాకిస్థాన్, ఇరాక్ తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. 62వ దేశాల్లో జీఆర్‌ఐ, ఎస్‌హెచ్‌ఐ స్కోరు తక్కువగా లేదా సాధారణ స్థాయిల్లో ఉంది. వీటిలో కెనడా, దక్షిణ కొరియా తదితర దేశాలున్నాయి. 16వ దేశాల్లో జీఆర్‌ఐ చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ ఎస్‌హెచ్‌ఐ తక్కువగా ఉంది. అంటే, ప్రభుత్వ ఆంక్షల తీవ్రత అధికం కానీ, ప్రజల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు లేవు. ఈ దేశాల్లో చైనా, క్యూబా ఉన్నాయి. 10వ దేశాల్లో జీఆర్‌ఐ తక్కువగా ఉన్నప్పటికీ.. ఎస్‌హెచ్‌ఐ ఎక్కువగా నమోదైంది. అంటే, ప్రభుత్వ ఆంక్షలు లేకపోయినా మైనారిటీల మీద విద్వేషం ఎక్కువగా ఉన్నాయి. ఇటువంటి దేశాల్లో బ్రెజిల్, ఫిలిప్పీన్స్ మొదలైనవి ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకర పరిస్థితి

2021తో పోల్చితే జీహెచ్‌ఐ అత్యధికం నుంచి అధికం ఉన్న దేశాల సంఖ్య 55 నుంచి 59కి పెరిగింది. కాగా, 2007లో ప్యూ తన సర్వే నివేదికలను విడుదల చేయటం ప్రారంభించినప్పుడు.. ప్రపంచంలో 40 దేశాలు మాత్రమే మతపరమైన వివక్ష, ఉద్రిక్తతలు అత్యధికంగా ఉన్న జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వాటి సంఖ్య 45కి పెరిగింది. కాగా, మతపరమైన సమూహాలపై ప్రభుత్వ పరంగా ఆంక్షలు ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయాయని, 198 దేశాలకుగాను 186 దేశాల్లో ఈ పరిస్థితి ఉందని ప్యూ నివేదిక వెల్లడించింది. అమెరికాకు చెందిన ప్యూ రీసెర్చ్ సెంటర్ వివిధ దేశాల్లో పరిస్థితులను సామాజిక అంశాలవారీగా విశ్లేషించి నివేదికలు విడుదల చేస్తుంది.



## లోయలో పడిన ఆర్మీ వాహనం

జమ్మూ, జనవరి 4: జమ్మూకశ్మీర్‌లో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పహారా కాసేందుకు వెళుతున్న ఓ ఆర్మీ వాహనం బందిపొరాలోని సదర్ కూట్ పాయన్ వద్ద అదుపు తప్పి లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు సైనికులు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ఘటనా స్థలిలోనే ఇద్దరు జవాన్లు మృతి చెందగా.. క్షతగాత్రులను బందిపొరా జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యుల సూచన మేరకు శ్రీనగర్‌కు తరలించారు. శ్రీనగర్‌లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన ముగ్గురు సైనికుల పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వారు వెల్లడించారు.

## హెచ్‌ఎంపివి వైరస్

చైనా లో వ్యాప్తి చెందుతున్న హెచ్‌ఎంపివి వైరస్ తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది%ఔ% ఈ వ్యాధి తెలంగాణలోకి రాకుండా తెలంగాణ వైద్య శాఖ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది.. శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల నుండి సురక్షితంగా ఉండటానికి కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది తెలంగాణ ఆరోగ్య శాఖ. రద్దీగా ఉండే ప్రదేశాలను నివారించాలని, సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులను తరచుగా కడగాలని కోరింది. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదని, అనారోగ్యంగా ఉన్న వ్యక్తులు దగ్గరకి వెళ్లకూడదని అంటూ కొన్ని సూచించింది.. బయటకు వచ్చే సమయంలో మాస్క్ వాడటం మంచిదని పేర్కొంది.

## మహాకుంభాభిషేక మహోత్సవానికి సీఎంకు ఆహ్వానం..

యాదగిరిగుట్ట లో ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు శ్రీ శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ స్వామి దివ్యస్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు.

శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు కలిశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ సుదర్శన లక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురం మహాకుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికను సీఎం రేవంత్‌కు అందజేశారు.

## సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ







**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 04 (అక్షరం న్యూస్)**
మణుగూరు పోలీసుల ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని అన్ని ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని అనుసంధానం చేస్తూ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. మొత్తం మణుగూరు పట్టణ వ్యాప్తంగా 92 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటన్నింటినీ అనుసంధానం చేసినట్లు తెలిపారు.ఈ కెమెరాలలో వాహనాల నెంబర్లను క్యాప్చర్ చేసే కెమెరాలను కూడా ఏర్పాటు చేయడమైనది.ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు మాట్లాడుతూ నేరాలను నిరోధించడంలో మరియు ఛేదించటంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యాపార సముదాయాలు,గృహ యజమానులు, పరిశ్రమలు మరియు ఇతర సంస్థల వారు వారి ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాలను అదుపు చేయడంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. పోలీస్ శాఖలో నేరాలను అదుపు చేయడం కోసం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడంలో తెలంగాణ పోలీస్ శాఖ మొదటి స్థానంలో ఉందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మణుగూరు పోలీస్ స్టేషన్లో ఈ సందర్భంగా ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఎస్సై ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాచలం జనవరి 04 (అక్షరం న్యూస్)కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాజువాలిటీలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు త్వరితగతన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శనివారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి లో పురోగతిలో ఉన్న పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ఆసుపత్రిలో ఇప్పటికే ఐదు డయాలసిస్ యూనిట్లు ఉన్నవని, అదనంగా ఆసుపత్రికి కేటాయించిన ఐదు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న డయాలసిస్ వార్డులో తగినంత ప్రదేశం లేనందు వలన క్యాజువాలిటీలో డయాలసిస్ వార్డును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేసి ఆ రూమ్ లో డయాలసిస్ యూనిట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని, సిబ్బంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రమేష్, ఆర్ఎంపీ అధికారులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

**లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి**
**ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు**
**వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం**
**సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు**
**దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని**
**విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్**





**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు.

ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక , అంబానీ, ఆదాని, బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు .బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, యాడాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని, ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు.

తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని, నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళు లేవని, అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని, రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని, అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు.
తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.
100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా:-

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని, యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా , వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి
# డీపీవో స్వరూపా రాణి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 04:**
సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దడానికి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి నాగపూరి స్వరూపారాణి పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి సూచించారు. రఘునాథపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీపీవో శనివారం రికార్డులను తనిఖీ చేశారు. అంతకు ముందు గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ, సైడు కాలువలు, తాగు నీటి సౌకర్యం, చెత్త చెదారం నిల్వలు ఎక్కడైన ఉన్నయా, దోమల నివారణకు చేపడుత – అన్న చర్యలు, పరిసరాల పరిశుభ్రతను నిశితంగా పరిశీలించారు. ఇంటి, నల్లా పన్నులు, షాపులు, తదితర లైసెన్స్ ఫీజులను పూర్తి స్థాయిలో వసూలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపివో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవిత, కారోబార్ హజ్మత్, దీప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి ఎస్సై రమేష్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 04(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోనిరూపు నారాయణపేట గ్రామంలో గ్రామ ప్రజలతో పొత్కపల్లి ఎస్ఐ ఎం రమేష్ రాబోవు పంచాయతీ ఎన్నికల సమీపిస్తున్నందున ఎన్నికలపై మరియు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, దొంగతనాల గురించి యువత చెడు వ్యసనాలు జరగకుండా అదేవిధంగా మోటార్ వాహనాల చట్టాల గురించి మరియు రోడ్డు ప్రమాదాల నివారణకై తగు జాగ్రత్తల పాటించాలని అన్నారు గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు గ్రామ రక్షణకు దోహదపడతాయని అన్నారు ప్రతి ఒక్కరు సహాయంతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ రమేష్ తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇంకా రమేష్ మాజీ ఎంపిటిసి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి...

**మద్యం సేవించి వాహనాలు నడపవద్దు...**
**వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలి,**
**కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ఉపయోగించాలి...**
**రోడ్డు భద్రత మాసోత్సవాల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులో...**
**వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**



**ఖమ్మం/వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన రోడ్డు మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా వైరా లోని క్రాంతి కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్త వయసు నుంచి విద్యార్థులు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ వాహనం మీద నుంచి ఆయన వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఎడమవైపు మాత్రమే వెళ్లాలన్నారు. మూల మలుపులు వద్ద ముందు వెళ్తున్న వాహనాలను దాటేందుకు ప్రయత్నించొవద్దన్నారు. రోడ్డు భద్రతలపై మీరు తల్లిదండ్రులకు. చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. మానవ తప్పిదాల వల్లే అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్తగా నడపాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల అందరితో కలిసి రోడ్డు నియమాల పట్ల రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్
సంక్రాత్రి రవికుమార్, అసిస్టెంట్ మోటార్
వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, రవాణా శాఖ సిబ్బంది. కానిస్టేబుల్ నరేష్, ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జింఖానా గ్రౌండ్‌లో మహా ధర్నాకు సిద్ధం కావాలి

**సమగ్ర శిక్షా ఉద్యోగులకు అండగా ఉంటా.**
**పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం జరగాలి..**
**సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన దీక్షలో డాక్టర్ కే ఏ పాల్**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 ( అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్లో 20వేల మంది ఉద్యోగులతో మహాధర్న నిర్వహిస్తానని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కే ఏ పాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఖమ్మం కలెక్టరేట్ వద్ద గత 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నసమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చేసిన హామీ నిలుపుకోవాలని , చాలి చాలని వేతనాలతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం వారికి న్యాయం చేయకపోగా గత 25 రోజులుగా దీక్షలు చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం అవకాశవాది రాజకీయమని విమర్శించారు.
వచ్చే పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో తమ్ముడు రేవంత్ రెడ్డికి తను అంటే ఏమిటో చూపిస్తానని హెచ్చరించారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రజాశాంతి పార్టీ అండగా ఉంటుందని, రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధం కావాలని, గ్రూప్ ల వారిగా



ఏర్పడి గ్రామంలో ఉన్న ప్రజలను ఐక్యం చేసి ప్రజాశాంతి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, గెలుపొందిన గ్రామంలో 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో తలపెట్టే మహా ధర్నా నిర్వహించి తమ తడాకా చూపిస్తామని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన...



**ఖమ్మం/ వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసోత్సవాలు సందర్భంగా వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ శనివారం వైరాలోని మధు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనాలు ఏ విధంగా నడపాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలు ఏ విధంగా ఉండాలి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, అతివేగం ప్రమాదకరం అనే అంశాలపై వరప్రసాద్ వారికి వివరించారు, ఈ కార్యక్రమంలో మధు పాఠశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉమెన్ ఉపాధ్యాయిని అవార్డును అందుకున్న వి.రజిత

కొడకండ్ల,జనవరి04(అక్షరం న్యూస్):
కొడకండ్ల మండల కేంద్రంలోని హక్యనాయక్ తండా ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని వి.రజిత జిల్లా ఉత్తమ ఉమెన్ ఉపాధ్యాయిని అవార్డును అందుకున్నారు.దానిలో భాగంగా హక్య నాయక్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యా సాగర్,సిబ్బంది రవీందర్,బాలాజీ ఆమెను శాలువాతో సన్మానించారు.



# ఉపాధ్యాయునికి అభినందించిన పిఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్: అధ్యక్షుడు ము హమ్మద్ షఫీఉద్దీన్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 4/అక్ష రంన్యూస్: ఉపాధ్యాయ వృత్తిలో తొలిసారి విధులనునిర్వర్తించినపాఠశాలకుతన వం తు సహాయంగా విరాళంగా 9000 రూపా యల విలువ చేసే బీరువాను అందించిన ఉపాధ్యాయునికి పిఆర్టియు రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షుడు మొహమ్మద్ షఫీఉద్దీ న్ అభినందించారు వివరాల ప్రకారంఎల్లా రెడ్డి మునిసిపల్ కేంద్రంలోని లింగారెడ్డి పే టప్రాథమిక పాఠశాలలో1983లోముప్పవ రపు ఉమాకాంతారావుమొదటిసారి ఉపా ధ్యాయునిగావిధులలోచేరారు ప్రస్తుతం ఆ యన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడిగా విధులను నిర్వహిస్తున్నారు ఈ నెల జనవరి2025 మాసంలోనే అతను ప దవీ విరమణ పొందుతుండడంతో శనివా రం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగా రెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కు తన వంతు సహాయంగా లైబ్రరీ పుస్తకా లనుభద్రపరచుకోవడానికిఓబీరువాను అం దజేశారుఈసందర్భంగాఆయన మాట్లాడు తూ తన పదవి బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల్లో పాఠశాల పరిస్థితులుఅతలాకుత లంగా ఉండేవనినేటి విద్యార్థులకు పాఠశా లకు సంబంధించిన పరిస్థితులు చాలా అ నుకూలంగా ఉన్నాయని అన్నారు ప్రతి వి ద్యార్థి శ్రద్ధతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆయన ఆ కాంక్షించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు దాశిరంఉపాధ్యాయు లు రామకృష్ణ ఉమాదేవి విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు



# కొత్తకొండ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**వీరన్న కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మంత్రులకు అందించిన అర్చకులు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 04(అక్షరం న్యూస్):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతర పోస్టర్ ను శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ కు అందించి కళ్యాణ మహోత్సవమునకు ఆహ్వానించినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 10 న స్వామివారి కళ్యాణంలో ప్రారంభం కానున్నాయి. జనవరి 11 న త్రిశూలార్చన, 12 న లక్ష బిల్వర్చన, 13 న భోగి పండుగ, 14 న మకర సంక్రాంతి, 15 న కనుమ ఉత్సవం, 16 న నాగవల్లి, పుష్పయాగం,17 న మహా పూర్ణాహుతి, త్రిశూల స్నానం, 18 న అగ్నిగుండాలు, సాయంత్రం స్వామి గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. సంక్రాంతి సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతరకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, కాంగ్రెస్ నాయకురాలు కర్ణ కంటి మంజులరెడ్డి, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత్, అర్చకులు వినయ్ శర్మ, శివకుమార్, గురు ప్రసాద్ ఆలయ సిబ్బంది రాజు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేసిన పట్లోళ్ల రూపా రెడ్డి



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్:**
ముగ్గుల పోటీలు మన సంస్కృతి, సాంప్రదాయాలను వెలికితీస్తాయని మణికొండ మున్సిపాలిటీ మహిళా విభాగం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు రూపారెడ్డి అన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ సాయిపల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితగా రూపా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రూపా రెడ్డి మాట్లాడుతూ.. చిన్నప్పటినుంచి మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే అంశాల పట్ల విద్యార్థులు దృష్టి పెట్టాలని అన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి అనూష, రెండో బహుమతి మాధురి, మూడో బహుమతి ప్రవళికలు గెలుపొందారు. వారికి బహుమతులను రూపా రెడ్డి అందజేశారు

## రంగారెడ్డి జిల్లా అర్బన్ - 2 ఆవోపా అధ్యక్షునిగా శ్రీధర్ మహిళా అధ్యక్షురాలిగా స్రవంతిలు



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ఆఫీసర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అర్బన్ టు అధ్యక్షునిగా బొడ్డు శ్రీధర్, మహిళా విభాగం అధ్యక్షురాలు గజ్జల స్రవంతిలను రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బొడ్డు శ్రీధర్, గజ్జల స్రవంతిలు మాట్లాడుతూ.. అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తమపై నమ్మకం నుంచి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఒమ్ము చేయకుండా తమ కేటాయించిన బాధ్యతలను నిర్వర్తించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## ప్రధాన సమస్యలపై మణికొండ అధికారులు దృష్టి పెట్టాలి : బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి






**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్:**
సమణికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉప కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ప్రజాభిప్రాయ సేకరణ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్, పుప్పాలగూడ, మణికొండ ప్రాంతాల్లో పర్యటించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. దోమల బెడద, ట్రాఫిక్ సమస్య, గుంతల మయమైన రోడ్లతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. దీంతో సమస్యను ఆయన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు వైఫల్యం చెందడం బాధాకరమని అన్నారు. సాధ్యమైనంత త్వరగా దోమల సమస్య, గుంతలమయమైన రోడ్ల సమస్య, ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లు పద్మారావు, నవీన్ కుమార్, ప్రసాద్, గణపతి రాజు, జాఫర్, విజయ భాస్కర్, సుజాత, స్వప్న, రాధిక, రూపా, అనితా, విజయలక్ష్మి, పలు కాలనీల కార్య వర్గ సభ్యులు, ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి ఆరీఫ్ మొహమ్మద్, కార్యవర్గ సభ్యుడు బొడ్డు శ్రీధర్, స్థానిక నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, గుట్టమీద నరేందర్, రాజేంద్ర ప్రసాద్, మాల్యాద్రి నాయుడు, బుద్దోల్ బాబు, కిరణ్, షేక్ ఆరిఫ్, విఠల్, భాను, రేఖ, మంజు తదితరులు పాల్గొన్నారు.






## ప్రముఖులను కలిసిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ ఓం ప్రకాష్





**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్:**
గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఓం ప్రకాష్ నియమితులు కావడంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో పాటు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, తిరుపతిరెడ్డి, ఎనుముల కృష్ణారెడ్డిలను కలిశారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పెద్దల సహకారంతో గుడిమల్కాపూర్ మార్కెట్ ను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తుందని వివరించారు.

## పినపాక పిఎసిఎస్ లో డిసిసిబి చైర్మన్ దొండపాటి...



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, జనవరి04(అక్షరంన్యూస్):**
పినపాక సంఘమునకు మొదటి సరిగా వచ్చిన ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లుని పాక్స్ పినపాక చైర్మన్ మరియు సెక్రెటరీ మరియు సిబ్బంది శనివారము ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.సిబ్బంది నుండి సోసైటీ స్తితి గతులను అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ సోసైటీ(పిఏసిఎస్ పినపాక) చుట్టూ ప్రహరీ గోడ మరియు కరకాగూడెంలో గోదాం నిర్మాణమునకు అనుమతి ఇవ్వవల సింది గా వినతి పత్రాలను అందించడం జరిగింది . పునర్విభజనలో భాగంగా పిఏసిఎస్ పినపాక(సొసైటీ) మూడు భాగాలుగా చేయుటకు తీర్మానించి పంపించడం జరిగినదని ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లుకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో కొంపెల్లి సునీల్ , చందా కాంతారావు, గొసుల వెంకటేశ్వర్లు, అలవాల నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై యాత్రకు తరలిన అయ్యప్ప స్వాములు



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్:**
అయ్యప్ప స్వాములు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శబరిమలై యాత్రకు తరలి వెళ్లారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ విశ్వకర్మ దేవాలయం రామకృష్ణ ఆచార్యులు, శాంతినగర్ కాటేదాన్ నుంచి గురు స్వాములు యాదగిరి, శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో స్వాములు వెళ్లారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, శ్రీనివాస్, సాయిరాం తదితరులు ఉన్నారు.

## మునిసిపల్ కార్మికులను వెంటనేపర్మినెంట్ చెయ్యాలి

### సిఐటియు రాష్ట్రకార్యదర్శి రాజనర్సు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 4/అక్షరంన్యూస్: మునిసిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు డిమాండ్ చే శారు ఎల్లారెడ్డి మున్సిపల్ కార్మికుల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం అది వారం మునిసిపల్ కార్యాలయం ముందు 48 గంటల దీక్షలు చేపట్టారు అనంతరం వారు మునిసిపల్ చైర్మన్ కువినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈనెల 6న చలో కలెక్టర్ కార్యాల య ముట్టడి ఉంటుందని న్యాయమైన డి మాండ్ లతో కార్మికులను పర్మినెంట్ చే యాలని 26 వేల రూపాయల వేతనాన్ని అందించాలని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదే శ్ లో ఇచ్చే విధంగా 21000 వేతనాన్ని అం దించాలని అన్నారు ఎల్లారెడ్డి మున్సిపల్ లో బకాయి ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ డ బ్బులు కార్మికుల ఆకౌంట్లో జమ చేయా లని కార్మికులకు సమాన వేతనం అందజే యాలని కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని అన్నారు మున్సిపల్ కార్మికులకు అందరిలాగేరిటర్మెంట్ సౌక ర్యాన్ని కల్పించాలని మున్సిపల్ కార్మికుడు మరణిస్తే వారి స్థానంలో వారి కుటుంబం లో ఒకరికి స్థానం కల్పించాలని ఆ కుటుం బానికి10 లక్షల రూపాయల సహాయం అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం స్పందించకుంటే 6వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని అన్నారుఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మునిసిపల్ అధ్యక్షుడు వెంకటేష్ ఉపాధ్య కుడు మహేందర్ జవాన్ వేణు గౌడ్ విజేం దర్ తదితరులు పాల్గొన్నారు



# రానున్న రోజుల్లో లిథియం మైనింగ్ లోకి సింగరేణి..!!

**రాజస్థాన్ లో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు**
**వచ్చే ఏడాది కల్లా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి**
**భారత్–ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



**కొత్తగూడెం జనవరి 03 (అక్షరం న్యూస్)**
బొగ్గు ఉత్పత్తిలో 136 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ పునరుద్పాదక ఇంధన వనరుల వినియోగంపైన దృష్టి సారించి అందుకు అనుగుణంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తోందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించిన భారత్–ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయగా.. మరో 259 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి వీటిని పూర్తి చేయడం ద్వారా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి గుర్తింపు సాధించనుందన్నారు.
రాజస్థాన్లో 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు, రాష్ట్రంలోని జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టులు, జియో థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళు న్నట్లు పేర్కొన్నారు. బొగ్గు నుంచి అమ్మోనియం నైట్రేట్ తయారీ, బొగ్గు నుంచి మిథనాల్ తయారీ, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థ, మరియు గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధనంలో లిథియం పాత్ర కీలకంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రివర్యుల సూచనలతో విదేశాల్లో లిథియం మైనింగ్కు గల సాధ్యాసాధ్యాలపైనా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్లలో తెలంగాణలో ఒక ప్రయోగాత్మక లిథియం ప్రాసెసింగ్ ప్లాంట్ స్థాపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
సింగరేణి థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిదలో 500 పీపీఎంల పరిమాణంలో అరుదైన ఖనిజాలు ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడైందని, వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేయించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధన రంగంలో సింగరేణిని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు



**రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్**
**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**కొత్తగూడెం జనవరి 03 (అక్షరం న్యూస్)**
రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రహదారులను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల వెంట అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# వాహనాల వేగానికి స్పీడ్ గన్స్‌తో కళ్లెం..



జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

**ప్రమాదాల నివారణకు పోలీసశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు 2024 సంవత్సరం లో స్పీడ్ గన్ తో 7047 కేసులు నమోదు, వాటి జరిమానా విలువ రూ 72,77,445 లక్షలు**

రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలో ప్రమాదాల నివారణ కు జాతీయ, రాష్ట్ర రహదారులపై నిర్ణీత వేగానికి మించివెళ్లే వాహనాలపై చర్యలు తీసుకుంటునమని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కమీషనరేట్ పోలీస్ ప్రత్యేక కార్యాచరణ అమలుచేస్తోందని దానిలో భాగంగా జాతీయ, రాష్ట్ర రహదారులపై నిర్ణీత వేగానికి మించివెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రధానంగా జాతీయ రహదారులపై ప్రతి రోజూ నిఘా ఉంచుతూ అధిక వేగంతో వెళ్లే వాహనాలపై కేసు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నాం. రామగుండము కమీషనరేట్ లో మూడు స్పీడ్ గన్ కెమెరాలు ఏర్పాటు చేసి గత సంవత్సరం కాలంలో వ్యవధిలో లిరామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిదిలో 2460 కేసులు, జరిమానా 25,46,100 , పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిదిలో 1505 కేసులు, జరిమానా 15,57,675 లు, మంచిర్యా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3082 కేసులు, వాటి జరిమానా 31,73,670 నమోదుచేసి జరిమానా విధించాం. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసశాఖ ఆధ్వర్యంలో కమీషనరేట్ వ్యాప్తంగా నిత్యం ప్రమాదాలు జరిగే 53 ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించడం జరిగింది. బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ వారి ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు కమీషనరేట్ వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా, అధిక వేగంతో వెళ్లే వాహనాలను స్పీడ్ గన్స్ ద్వారా గుర్తించి 7047 కేసులు, రూ 72,77,445 లక్షల జరిమానా విధించడం జరిగింది అని సిపి తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం హైవేలు, రద్దీగా ఉండే రాష్ట్ర రహదారులపై కూడా స్పీడ్ గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని బట్టి కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నాం. వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనాలు నిర్దేశించిన వేగంతోనే వెళ్లాలి. అధిక వేగంతో వెళ్లి ప్రమాదాలు జరిగితే కుంటుబాలు ఇబ్బందులకు గురవుతాయని అంతా ఆలోచించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

# మూడు ఎకరాల మిర్చి తోటను సాగు..

**మిర్చి సాగుకు శ్రీరామ్ బయో సీడ్స్ యామిని కంపెనీ విత్తనాలు ..మహిళ వ్యవసాయ రంగంలో కంపోస్టు ఎరువులతో మిర్చి పత్తి సాగు చేసి అధిక దిగుబడులు తో లాభాలు ..**



ఖమ్మం/వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం కేజీ సిరిపురం గ్రామం లో నివసిస్తున్న ఉన్నత విద్యావంతురాలు కామినేని శ్రీదేవి అనే మహిళ వ్యవసాయ రంగంలో కంపోస్టు ఎరువులతో మిర్చి పత్తి సాగు చేసి అధిక దిగుబడులు తో లాభాలు అర్జిస్తుంది. వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కామినేని శ్రీనివాసరావు శ్రీదేవి దంపతులు వ్యవసాయ రంగంలో మిర్చి పత్తి సాగులో అధిక లాభాలు గడిస్తున్నారు. భర్త శ్రీనివాసరావు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగిగా విధులు నిర్వహించి రిటైర్మెంట్ అనంతరం కేజీ సిరిపురం గ్రామంలో సొంత భూమిలో వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. సొంత గ్రామంలో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకోవాలని ఆలోచనతో మూడు ఎకరాల మిర్చి తోటను సాగు చేశారు.మిర్చి సాగుకు శ్రీరామ్ బయో సీడ్స్ యామిని కంపెనీ విత్తనాలను వాడటంతో మిర్చి పంట ఇరగ కాసింది. దీంతో మహిళా రైతు శ్రీదేవి సాగుచేసిన పంటను స్థానిక రైతులు కంపెనీ ప్రతినిధులు పరిశీలించి మహిళా రైతును అభినందించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకుపోయేందుకు నాణ్యమైన విత్తనాలను వాడటం వలన మిర్చి పత్తి సాగులో అధిక దిగుబడులు వచ్చాయని ఆమె తెలిపారు. ఇప్పటివరకు మిర్చి పంటకు ఎలాంటి వైరస్లు చొక లేదని ఆమె తెలిపారు. ఎకరానికి 40 కింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు. రెండు ఎకరాలలో పత్తి పంటను సాగు చేసి ఎకరానికి 20 కింటాలు చొప్పున 40 క్వింటాళ్ల ప్రత్తిని దిగుబడులు సాధించినట్లు ఆమె తెలిపారు. రైతులు సాగు చేసే పంటల విషయంలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి పంటలు సాగు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ బయో సీడ్స్ యామిని మిర్చి కంపెనీ నిర్వాహకులు శివశరణ్ రెడ్డి ఎండి ఓ రామకృష్ణ డిస్టిబూటర్స్ కోకా శ్రీనివాసరావు వెంకట్ రెడ్డి రైతులు పర్చూరు రామారావు ఎంపీటీసీ మట్టూర్ కృష్ణారావు కామినేని శ్రీనివాసరావు నల్లమోతు భద్రం కనక రత్నం నారపోగు అయోధ్య రాములు రామయ్య గంగ దేవల నరసింహ పలువురు రైతులు పాల్గొన్నారు.



# సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షలో సత్తాచాటిన విద్యార్థులు

**జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మార రమేష్ గడ్డం రాజానర్సు**



పెద్దపల్లి టౌన్ జనవరి 04 అక్షరం న్యూస్

రాష్ట్ర విద్యాపరిశోధన మండలి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ మరియు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక శనివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు పెద్దపల్లి జిల్లా కేంద్రం అమర్చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివే ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల ప్రభుత్వ యాజమాన్యంలోని అన్ని రకాల పాఠశాల విద్యార్థులు గురుకులాలు కేజీబీవీ పాఠశాలలు మోడల్ స్కూల్ పాఠశాలలలో చదివే విద్యార్థులందరూ ఈ పరీక్షలో పాల్గొన్నారు ఆంగ్ల మద్యమం రెసిడెన్సిల్ విభాగంలో 1) పి.సింధూజ ప్రథమ బహుమతి కేజిబివి రామగిరి 2) ఆర్. స్నేహిత ద్వితీయ బహుమతి టిజిఎంస్ అంతర్గం 3) ఆర్.అర్పిత తృతీయ బహుమతి టిజిఎంస్ లింగాపూర్ ఆంగ్ల మద్యమం జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ విభాగంలో 1) జి.అనూష ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ బాలికల జూలపల్లి 2) ఎండీ.సోహెల్ ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ బాలికల జూలపల్లి 3) పి.సాయి ప్రసాద్ తృతీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ బాలికల జూలపల్లి తెలుగు మద్యమం విభాగంలో 1) ఇ.అమృత ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ నిట్టూరు 2)బి.రాహుల్ ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ సుల్తానాబాద్ ప్రభుత్వ విభాగం ఉర్దూ మద్యమంలో 1) సెహజాడిజాన్ ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ బాలికల ఉర్దూ మద్యమం 2) సన ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ రామగుండం ఉర్దూ మద్యమం జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షకు మూడు క్యాటగిరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారు జిల్లా స్థాయిలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జనవరి 21న జరిగే ప్రతిభ పాటవ పరీక్షకు పంపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎన్ఓ షేక్, మండల ఎంఎన్ఓ ఆగయ్య ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నది

## మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం



పెద్దపల్లి టౌన్ జనవరి 04 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజున మున్సిపల్ చైర్ పర్సన్ డా,దాసరి మమత రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో ఎజెండా అంశం ఈఆర్థిక సంవత్సరం గాను మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి బట్టలు టవల్ బ్లౌజులు సబ్బులు నూనె ఇతరత్రా సామగ్రి కొనుగోలు చేయుటకై 3.47 మూడు లక్షల నలబై ఏడు రూపాయలు ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలపారు ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ వైస్ చైర్ పర్సన్ నాజీమీన్ సుల్తానా మోబిన్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏన్కూర్ లో డీఎస్సీ 2024

**కాంప్లెక్స్ ఉపాధ్యాయుల ప్రాన్ కీట్స్...**



ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)

ఏనుకూరు కాంప్లెక్స్ పరిధిలో గల డీఎస్సీ 2024 లో నియామకం కాబడిన ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగిందని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ కె. సైదయ్య తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మీ పాఠశాలలోని విద్యార్థుల విద్యాస్థాయి పెరిగేందుకు కృషి చేయాలని రానున్న విద్యా సంవత్సరంలో మీ గ్రామ పరిధిలో గల ఐదు నుండి 11 సంవత్సరాలు గలిగిన ప్రతి విద్యార్థిని మీ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది .మీ మీ ప్రధానోపాధ్యాయ సహకారంతో ఎఫ్ ఆర్ ఎస్ ,డైలీ అటెండెన్స్ లు ఆన్లైన్ లో సకాలంలో పెట్టేటట్లు చూడవలసిందిగా కోరారు. తర్వాత ఇటీవల ఎస్ టి ఓ నుంచి ఇవ్వబడిన ప్రాన్ కీట్స్ వారికి అందించబడినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దివ్య నాగమణి ,నాగ శిరీష, సింధు, దేవి, ప్రసాద్, శివ మరియు కార్తీక్ హాజరైనారు.

## విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొల్లెనపాడు పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ...



ఖమ్మం/ వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)

విద్యార్థుల్లో సమానత్వాన్ని పెంపొందించుటకు ఏకరూప దుస్తులు సూచికగా పనిచేస్తాయని జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. వైరా మండలంలోని గొల్లెనపాడు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ విశిష్ట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని వాటితో పాటుగా పాఠశాలలో అటెండర్ గా పనిచేస్తు ఆర్థికంగా వెనుకబడిన నరేష్ కు నాలుగు జతల దుస్తులు ఇవ్వటం మైనదని అన్నారు .ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు, జి రామకృష్ణ, ఆర్ సాంబచారి ,సిహెచ్ తిరుమలయ్య, బండారు సరిత, ఊటుకూరు శైలజ, మల్లెంపాటి చంద్రశేఖర్, మిట్టపల్లి భాస్కర్, కట్ల సురేష్, నరేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రణవి పిల్లింగ్ స్టేషన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన.. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్...



ఖమ్మం/ వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)

వైరా మండలం రెబ్బవరం గ్రామం నందు నూతనంగా ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ డీజిల్ బాంక్ ను ప్రారంభోత్సవానికి చీఫ్ గెస్ట్ గా హాజరై రిబ్బన్ కట్ చేసి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఉబ్బనపల్లి నాగరాజు వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందాలని వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాంపూడి రోశయ్య, పాలేటీ నరసింహారావు, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, సురంపల్లి రామరావు, మట్టూరి వేంకటేశ్వర రావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, పసుపులేటి మోహన్ రావు, షేక్ సైదా, ఏవీఎస్ నాగేశ్వరరావు, కోసూరి శ్రీను, రాయల పుల్లయ్య, తెళ్ళురి వీరయ్య, మున్న యాదవ్, నల్లమోతు అజయ్, వెరుగు వెంకటి, సాదం రామరావు, వేల్పుల మురళి, తదితరులు పాల్గొన్నారు...

## మృతదేహాలను భద్రపరిచే ఫ్రీజర్లకు మరమ్మత్తులు పూర్తి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మృత దేహాలను ఉంచే బాడీ ఫ్రీజర్లు మరమ్మత్తు చేయించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మూడు బాడీ ఫ్రీజర్లు వున్నప్పటికీ గత కొంతకాలంగా పని చేయడం లేదు. దీంతో అవసరమైన వారు ప్రయివేట్ వ్యక్తులను/ సంస్థలను ఆశ్రయిస్తూ వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని దృష్టికి వచ్చిన వెంటనే వాటిని మరమ్మత్తు చేయించి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు కమిషనర్ తెలిపారు. బాడీ ఫ్రీజర్లు కావాలసినవారు ఆధార్ కార్డు , రేషన్ కార్డు , చిరునామా తదితర వివరాలు సమర్పించి ఉచితంగా తీసుకువెళ్లవచ్చని తెలిపారు. ఇట్టి సేవలు పొందడానికి ఫోన్ నెం 9603 666 444 , టోల్ ఫ్రీ నెంబర్ 18004257062 లను సంప్రదించాలని కోరారు.

## ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించండి

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం. గండగలపాడులో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం ప్రారంభం.**



ఖమ్మం/ వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)

ప్రజల పక్షాన నికరంగా నిలబడి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించాలని, భవిష్యత్తులో నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని, సిపిఐ(ఎం) బలపడితేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని వైరా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు గండగలపాడు గ్రామంలో ఆయన ప్రారంభించారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించి ఉద్యమాలను బలపరచాలని, భాగస్వాములు కావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణీ, శాఖ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, పార్టీ పట్టణ నాయకులు మల్లెంపాటి రామారావు, కామినేని రవి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, పల్లెబోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు మెరుగుపరచడంలో సూపర్వైజర్ల పాత్ర ముఖ్యమైనది... జై అరుణశ్రీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సూపర్ వైజరీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పర్యవేక్షి%శీ%చాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. శనివారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ , అభివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని సందర్శించారు. రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు రా%శీ%డమ్ చెక్ చేశారు. రెండు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు , ఇ ఇ రామన్ తదితరులు వెంట ఉన్నారు.

# ఎంఇఓ జాడేది ...?

## మండల ఎంఆర్ సి తాళం తీయడం లేదులి రెండు వారాల నుంచి ఎంఆర్ సి ఇష్టారాజ్యం




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 4(అక్షరం న్యూస్)**

గంగారం మండల కేంద్రము లో ని ఎంఆర్ సి సెంటర్ ఓపెన్ కావడం లేదు ప్రతిరోజు విషయలు కూడా ఎంఆర్ సి కొత్త గూడ నందు రావాలి అని చెప్పడం సరిఅయిన్నాది కాదు కోన్ని స్కూల నుండి ప్రారంభం టీచర్స్ నితీసుకున్నారు కానీ వారు కూడా గంగారం మండల ఎంఆర్ సి లో ఉండడం లేదు ఎందుకు మండల విద్యాశాఖాధికారి ఉండి ఎంఆర్ సి సేవలు నడవలికాని నడపడం లేదు పనుల కోసం ఎంఆర్ సి సెంటర్ రావడం తో తాళం వేసి ఉండడంతో తిరిగి ఉపాధ్యాయులు స్కూలకు పోతున్నారు కోత్తగా వచ్చిన ప్రారంభం టీచర్స్ అందుబాటులో ఉండాలి కోన్ని చోట్ల స్కూల్ లో ఒక్కరు ఉపాధ్యాయుడు ఉన్న చోట ఎమైనా రిపోర్ట్స్ ఇవ్వాలి అంటే ఎంఆర్ సి కొత్త గూడ వెళితే ఆ స్కూల్ మూత పడుతుంది ఇక్కడ గంగారం మండలం లోని ఎంఆర్ సి సేవలు నడిపే విధంగా చూడగలరాని ఉపాధ్యాయులు కోరారు దీనిపై జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువకులు తదితరులు కోరారు

# హమాలీ కూలి రెట్లు పెంచాలని డిమాండ్ చేసిన..

## – టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య




**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా తల్లాడ పట్టణంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు వేతనాలు పెంచాలని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య వ్యాపార వర్గాలను డిమాండ్ చేశారు.శనివారం తల్లాడ పట్టణంలో హమాలి బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల మీరా అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్రంలో జిల్లాలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కార్మికుల వేతనాలు మాత్రం చాలా దారుణంగా ఉన్నాయని అనునిత్యం చంటోర్చిపనిచేసిన కార్మికులకు వేతనాలు సరిపోవడం లేదని దీనివల్ల కుటుంబాలను సాకే పరిస్థితి లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కుల లేకపోవడం వల్ల వ్యాపార యాజమాన్యాల మీదనే ఆధారపడి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాపార వర్గాలు తమ వ్యాపారాలు లాభాలు వస్తేనే తప్ప కార్మికుల వేతనాలు గురించి ఆలోచించే పరిస్థితి లేదని అన్నారు. తల్లాడపట్టణంలో పనిచేస్తున్న పత్తి మిర్చి కార్మికుల యొక్క వేతన ఒప్పందం ముగిసి 8 నెలలు అవుతున్న నేటికీ వారి వేతనాల గురించి వ్యాపార వర్గాలు ఆలోచించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పత్తి మిర్చి వ్యాపార యాజమాన్యాల వారు కార్మికుల యొక్క ఇబ్బందులను గుర్తించి వారి యొక్క వేతన ఒప్పందం కొరకు కార్మికులతో చర్చలు జరిపించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి యొక్క వేతనాలను 50 శాతం పెంచాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ జనరల్ బాడీసమావేశంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావుతల్లాడ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల మీరా హమాలి సంఘం నాయకులు గార్లపాటి నాగేశ్వరరావు నల్లగొండ వెంకన్న దుగ్గిదేవర రాఘవరావుచాపల రామకృష్ణ కృష్ణయ్య రాఘవరావు రంగయ్య దడిపల్లి కృష్ణయ్య దాసరి కృష్ణారావు వెంకటేశ్వర్ రెడ్డి రవి రామారావు కృష్ణతదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ ...

# కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం

## ఏర్పాటు చేసిన సిపి నిందితులకు శిక్ష పడటంలో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనది

## కన్విక్షన్ రేట్ పెంచాలి : పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,






**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ... గౌరవ కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా తగు జాగ్రత్తలు తీసుకొని మరియు జైల్ అథారిటీస్, గౌరవ కోర్టు స్టాఫ్ మరియు సంబధిత అధికారులతో సమన్వయ%శీ% తో గౌరవ కోర్ట్ లో యందు ప్రవేశపెట్టాలని అదేవిధంగా నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి గారు కోర్టు లైజన్ మరియు కోర్టు డ్యూటీ అధికారులకు సూచించడం జరిగింది. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో ( కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు.కోర్టులో డిస్పోజలైన కేసులను( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ) లింకు నందు తప్పకుండ అప్లోడ్ చేయవలెను. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# యాదవులకు జనాభా ప్రాతిపదికగా చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి..

**అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వక్తల డిమాండ్ ...**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**




బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు, ప్రభుత్వాలుఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విషయాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్ శుభం కన్వెన్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న యాదవులకు చట్ట సభలలో గాని రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో గాని, జిల్లాస్థాయి పదవులలో గాని నేటి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని, గత ప్రభుత్వంలోనే కనీసం గుడ్డిలో మెల్లగా అన్నట్లు అవకాశాలు వచ్చాయని, ఈనాటి అధికారపార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, ఇదే విధంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ సత్తా చూపక తప్పదని, వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను, జిల్లాస్థాయి పదవులను ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్, ఈశ్వరమ్మ, మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్, మేకల రాజేందర్, బొంతు శ్రీదేవి యాదవ్, గొర్ల యశ్వంత్, బమ్మిడి శ్రీనివాస్ పోచబోయిన శ్రీహరి, మైల్ కోల్ మహేందర్, శేఖర్ యాదవ్, యడ్ల హరిబాబు, తోడేటి లింగరాజు, పల్లెబోయిన శ్రీనివాస్ వేల్పుల రవికుమార్, మేకల మల్లికార్జునరావు మరియు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విశ్వభారతి లో పిల్లలకు రోడ్ రోడ్డు భద్రతపై అవగాహన

## విశ్వభారతి లో రోడ్డు భద్రత వారోత్సవాలు.

**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




స్థానిక విశ్వభారతి హైస్కూల్లో రోడ్డు భద్రతా మాసోత్సవాల లో భాగంగా రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే. సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో విశ్వ భారతి హై స్కూల్ లోని విద్యార్థినీ విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే. సంతోష్ రెడ్డి ట్రాఫిక్ సిఐ బి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు ట్రాఫిక్ సిఐలు మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్లమీద జరిగేటువంటి యాక్సిడెంట్ల గురించి, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, హెల్మెట్ వాడకంపై మరియు కారులో అయితే సీట్ బెల్ట్ ధరించడం పై ఒక పూర్తి ఇన్ఫర్మేషన్ ఇచ్చారు.... అలాగే విద్యార్థులతో మీరే రేపటి భావిభారత సమాజ నిర్మాతలు కాబట్టి మీరు కూడా మీ వంతు బాధ్యతగా, మీ తల్లిదండ్రులకు, మీ చుట్టుపక్కల ఉన్న వారికి, మీకు తెలిసిన వారికి గానీ హెల్మెట్ వాడకంపై మరియు సీట్ బెల్ట్ ధరించడంపై అవగాహన కల్పించాలని మీ తల్లిదండ్రులను కూడా హెల్మెట్ లేకుండా బయటికి పంపించకూడదని మీరే గుర్తు చేస్తూ వారికి తగు జాగ్రత్తలు చెప్తే తప్పకుండా పాటిస్తారని విద్యార్థులకు సూచించారు...అలాగే పాఠశాల విద్యార్థులచే హెల్మెట్ ధరిస్తే ఎలా ఉంటుంది హెల్మెట్ ధరించకపోతే ఎలా ఉంటుంది అనే అంశాలపై వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు.... ట్రాఫిక్ కు సంబంధించినటువంటి కొన్ని సూచికలు స్టేజ్ మీద పెట్టి విద్యార్థులు అందరికీ కూడా క్లియర్ గా తెలియజేయడం జరిగింది.....ఈ కార్యక్రమం పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి రామగుండం అదనపు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. ప్రదీప్ సాగర్, పెద్దపల్లి ఏఎంవిఐ నిఖిల్ కుమార్ రెడ్డి,



గోదావరిఖని ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ జి. హరి శేఖర్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు కూడా తమ వంతుగా తల్లిదండ్రులకు తెలియజేస్తామని అలాగే సమాజానికి కూడా ఎంతో కొంత మా తరఫున అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు....ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ బందార తిరుపతి గౌడ్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణ లోకి వచ్చిన ప్రతి తల్లిదండ్రులను కూడా హెల్మెట్ ధరించే విధంగా సూచిస్తున్నామని, మరియు పాఠశాలలోని లేడీస్ మరియు జెంట్స్ స్టాఫ్ అందరిని కూడా హెల్మెట్ తోనే స్కూలుకు రమ్మని చెప్తున్నామని మా వంతు బాధ్యతగా సమాజానికి ఎంతో కొంత కల్పిస్తామని చెప్పారు.....ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ బందారపు యాదగిరి గౌడ్ మరియు ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ లు ఈ కార్యక్రమం మా పాఠశాలలో ఏర్పాటు చేయడం గురించి హర్షం వ్యక్తం చేశారు....ఈ కార్యక్రమంలో దాదాపుగా 400 మంది విద్యార్థులు 20 మంది ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా సత్తుపల్లి లోని స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ మట్టా దయానంద్ కి స్వీట్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .అదేవిధంగా ఆయనను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీలో అత్యున్నతమైన స్థానానికి ఎదిగి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకి అండదండగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ జమాల్, దుగ్గి దేవర రవీంద్ర (జనరల్ సెక్రెటరీ) ధూపాటి రవి కిషోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం... అడపా అనిల్ చౌదరి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు మట్టాదయానంద్ జన్మదిన వేడుకలు .. రక్తదానం శిబిరం విజయవంతం...

**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**



సత్తుపల్లి నియోజకవర్గం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం శుక్రవారం తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామం నందు రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువజన నాయకులు అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దయానంద్ జన్మదిన పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లుతారని అన్నారు. అదేవిధంగా రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. శీతాకాలం సీజన్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ విజయ్ కుమార్ కి జిల్లా యువజన నాయకులు అనిల్ చౌదరి స్థానిక ప్రజలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూండేటి వీరారెడ్డి, కొమ్మనేని వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, జక్కంపూడి కిషోర్, రాయల రాము,గోవింద శ్రీను, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, జమాల్, వరి కొల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

# సావిత్రి బాయి పూలేకు ఘన నివాళి..

తల్లాడ, నారాయణపురం గ్రామం ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సరోజినీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బ్రాహ్మణ వాద కట్టుబాట్లను పటాపంచల చేసిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే. బ్రాహ్మణవాద వేధింపులకు. బెదిరింపులకు అదరని. బెదరని ఆదర్శమూర్తి,ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయింది.మొదటి పంతులమ్మ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో నాయగావ్ అనే గ్రామంలో. 1831 జనవరి 3న జన్మించారు.పారాల వాలంటరీ పద్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 9వ యాట 12 ఏళ్ల జ్యోతిరావు పూలే ను 1840వ సంవత్సరం లో వివాహం జరిగింది సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి 1840 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది కుల వ్యవస్థ కు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులకు వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వాసించారు నూతన వ్యవస్థ కోసం ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి సమిష్టి పోరాటం చేసింది 1868 నుంచి సావిత్రిబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు 1870లో ఒక్కసారి 1896లో మరొకసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పులే దంపతులు చేసిన కృషి ఎంతో ఉంది అనాధ పిల్లలు దాదాపు 2000 మందిని అక్కున చేర్చుకున్నారు తమ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించారు సావిత్రిబాయి పూలే సంఘ సంస్కారానికి కాదు రచయిత్ర కూడా వేగుచుక్కగా సామాజిక విప్లవకారిణిగా నిలిచారు సావిత్రిబాయి పూలే జన్మ మా మహిళలందరికీ గొప్ప ధన్యత మీరు చేసిన త్యాగం మా జీవితాల్లో వెలుగుల నింపాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చంద్రిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల సహకారంతో సునీతకు కృత్రిమ కాలు



**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 4/ అక్షరం న్యూస్:-**
అడవిలో మావోయిస్టులు అమర్చిన మందు పాతరపేలి వి ఆర్ కె పురం గ్రామానికి చెందిన సునీత కాలు కోల్పోవడం జరిగినది.సునీతకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయుటకు పోలీసులు కృషి చేశారు.పోలీసుల సహకారంతో భారతీ వికాస్ పరిషత్ చారిటబుల్ స్వచ్ఛంద సేవా సంస్థ సహాయంతో శుక్రవారం సునీతకు కృత్రిమ కాలును అమర్చారు.సహకారాన్ని అందించిన సీఐ బండారి కుమార్,ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు,కాంగ్రెస్ నాయకులకు,భారతీ వికాస్ పరిషత్ స్వచ్ఛంద సేవా సంస్థ వారికి సునీత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, శ్రీరాముల రమేష్,మద్దు కూరి ప్రసాద్,దర్ర రవి,గాందేర్ల నాగేశ్వరరావు పాల్గొ న్నారు.

## ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి...

**కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె. విజయ భాస్కర్ రెడ్డి**

**ఖమ్మం /తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**
కార్మికుల పిల్లలు, కార్మికులు ఉపకార వేతనాలు కొరకు ఫిబ్రవరి 15 లోగా దరఖాస్తు చేయాలని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె. విజయ భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ఇతర ట్రస్ట్ లలో పనిచేయుచున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఐ.టి.ఐ. కోర్సు ఉత్తీర్ణులైన వారికి వెయ్యి రూపాయలు, పాలిటెక్నిక్ కోర్సుకు 1500 రూపాయలు, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బి.ఎస్.సి., బి.సి.ఏ., ఎం.సి. ఏ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.బి.ఏ., యం.బి.ఏ., డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ కోర్సు ఉత్తీర్ణులైన వారికి రెండు వేల రూపాయలు ఉపకార వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని కె. విజయ భాస్కర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలపడాలని ఇందిరా మహిళా శక్తి అమలు......

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి.**



**ఖమ్మం /తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**
మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన స్త్రీ టీ స్టాల్ ను మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను అభినందించారు. మహిళలు స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో వ్యాపారవేత్తలుగా ఎదిగి, ఆర్థికంగా బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో నూతన రెవెన్యూ చట్టాన్ని అమలు చేయొద్దు



**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 4/ అక్షరం న్యూస్:-**
నూతన రెవిన్యూ చట్టం వల్ల ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలకు ఆపద వాటిల్లు తుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్య క్షులు తాటి రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆలుబాక లో జరిగిన సంఘం సమావే శంలో పాల్గొని మాట్లా డారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ఆదివాసుల స్థితిగతులు ఇబ్బందికరంగా మారాయని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తూ హక్కులను,చట్టాలను హరించి వేస్తున్నాయని ఆరోపించారు.ఆదివా సుల భూములకు భారత రాజ్యాంగం కల్పించిన రక్షణ కవచం(ఎల్ టి ఆర్)1/70 చట్టాన్ని తూ ట్లు పొడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో నూతన రెవెన్యూ చట్టాన్ని అమలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివా సులు సాగులో ఉన్న ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిడియం అర్జున్,చంద కన్నయ్య,మడకం ప్రసాద్,మడి సమ్మయ్య,కుంజ నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు
# పటిష్ట చర్యలు.....

**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్**
**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి..**
**జిల్లా హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ..**
**రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**ఖమ్మం /తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**
రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. లిరోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ,లి జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్ష లో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని, పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్ లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు


## జిల్లా పరిషత్ పాఠశాలలో రోడ్డు భద్రత మహొత్సవంపై అవగాహన



**మద్నూర్ / జనవరి 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
జాతీయ రోడ్డు భద్రత మహొత్సవం సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలోని త్రి - సంఘమం తెలుగు, ఉర్దూ, మరాఠీ బోధనలయం ఉన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు ప్రమాదాలపై ఆర్టీఓ అధికారిణి రజని అవగాహన నిర్వహించడం జరిగిందని హెడ్ మాస్టర్ కె. రాజేందర్ తెలిపారు. శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్టీఓ అధికారిణి రజని రోడ్లపై ప్రమాదాలు జరుగకుండా తగునటువంటి సూచనలు, సలహాలు అందించారు. ప్రతి ఒక్కరి బాధ్యతగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరారు. ముక్యంగా వాహనాలు నడుపే వారు అతివేగం, మద్యపానం కు దూరంగా ఉండి సురక్షిత ప్రయాణం చేయాలనీ కోరారు. ఆటో, బైక్, కార్లు, ట్రావెల్స్, బస్సులు, లారీలు నడుపే వారు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. ప్రతి మండలంలో స్థానిక పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తూ వాహనాలు నడుపే వారికి అవగాన కల్పిస్తున్న కొందరు డ్రైవర్లు కానీ వాహన దారులు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడుపాడం మూలంగా ప్రమాదాలు సంభావించి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. చిన్న పిల్లలు ( మైనార్లు ) వాహనాలు నడపారాదని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున 18 ఏళ్ళు నిండిన వారే వాహనాలు సురక్షితంగా వాహనాలు నడపాలని కోరారు. విద్యార్థుల ద్వారా రోడ్డు భద్రత వారోత్సవం సందర్బంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేసి అవగాన కల్పించడం జరిగింది. జాతీయ రోడ్డు భద్రత మహొత్సవం జనవరి 01 నుండి జనవరి 31 తేది వరకు ఆయా పాఠశాలలో అవగాన కల్పించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా విద్యార్థి స్థాయి నుండి వారి కుటుంబాలకు అవగాన ద్వారా జాగృతం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఇంటికి వెళ్లి తమ ఇంట్లో ఉన్నా వాహనాలు నడుపే వారికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించలాని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడపాలని, ఆటో డ్రైవర్లు మద్యం కు దూరంగా ఉండి ఆటోలు నడపాలని, నాలుగు చక్రాల వాహన దారులు తప్పకుండ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్టీఓ అధికారిణి రజని , హెడ్ కానిస్టేబుల్ నర్సింగ్ రావు, జావీద్, పాఠశాల హెడ్ మాస్టర్ కె. రాజేందర్ , ఉపాధ్యాయులు నాగనాథ్, భీమ్ రావు, కమలాకర్, సురేష్, తేజరావు, సంజు, మారొతి రావు, గౌతం, శివ్ శంకర్, వెంకటేష్, మంజీరా, అనిత, భారత్ బాయి, స్వప్న, శ్రీలత, సునీత, సవిత, పాఠశాల విద్యార్థులు, విద్యార్థినియులు పాల్గొన్నారు.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.....

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు...**
**నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త..**
**కూసుమంచి మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం /తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**
రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామంలో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతండా గ్రామంలో 20 లక్షలతో, లింగారం తండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలానికి చెందిన మొత్తం (42) మంది లబ్ధిదారులకు 16 లక్షల ఒక వేయి ఐదు వందలు, కూసుమంచి మండలానికి చెందిన మొత్తం (64) మంది లబ్ధిదారులకు 18 లక్షల 80 వేల 500 రూపాయలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,లి నూతన సంవత్సరంలో పేదలు కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్పు కావాలని పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేశారని, ఇప్పటి వరకు 64 లక్షల దరఖాస్తుల సర్వే ఈ యాప్ ద్వారా పూర్తి చేసామని, మిగిలిన దరఖాస్తుల సర్వే మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. గతంలో వివిధ దశలలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.రైతులు, యువకులు, మహిళల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి సేవలను అవసరమైన రోగులు వినియోగించుకోవాలి

.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జిల్లా ఆసుపత్రి వైద్య విభాగానికి ప్రత్యేక అభినందనలు**

**జిల్లా ఆస్పత్రిలో గణనీయంగా పెరిగిన సేవలు**

**డిసెంబర్ నెలలో 55 ఆర్థో,33 జనరల్, 113 కంటి శస్త్ర చికిత్స సర్జరీలు**

**డిసెంబర్ నెలలో మాతా శిశు ఆసుపత్రిలో 192 ప్రసవాలు**

**పెరిగిన పిల్లల ఔట్ పేషెంట్ మరియు ఇన్ పేషంట్ వైద్య సేవలు**

**డిసెంబర్ నెల వైద్య ఆరోగ్యశాఖ పనితీరు వివరాలను వెల్లడించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -04 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, వీటిని జిల్లాల్లోని అవసరమైన రోగులు వినియోగించుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సామాజిక ఆసుపత్రి నుంచి జిల్లా ఆసుపత్రికి మారిన నేపథ్యంలో వివిధ రకాల స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వచ్చారని, మౌలిక వసతులు శక్త చికిత్సకు అవసరమైన పరికరాలు అందుబాటులో తెచ్చామని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ విభాగం లో 7 వేల 695 ఔట్ పేషెంట్ లు, 838 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లా ఆసుపత్రిలో డిసెంబర్ నెలలో 113 మందికి కంటి , 55 ఆర్థోపెడిక్ , 33 జనరల్ శస్త్ర చికిత్స సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఆస్పత్రిలో ప్రారంభించిన డెంటల్ సేవల ద్వారా 193 మంది లబ్ది పొందారని తెలిపారు. జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో పిల్లల విభాగం లో 2 వేల 669 మంది ఔట్ పేషెంట్లు, 291 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని, డిసెంబర్ నెలలో మొత్తం 192 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం, కంటి శస్త్ర చికిత్స విభాగం, గైనకాలజిస్టులు, జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి , డెంటల్ విభాగంలో నిపుణులైన డాక్టర్లు, అత్యాధునికమైన పరికరాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని,ఈ సంపూర్ణమైన వైద్య సేవలు అందించినందుకు గాను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా శ్రీధర్ మరియు వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందిస్తు, ఈ వైద్య సేవలను పూర్తిగా ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సుందరయ్యకు నివాళులర్పించిన సీపీఎం నాయకులు నల్లమోతు మోహన్ రావు..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు శనివారం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు విజయ్ ను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం పార్టీ నాయకులు పులి వెంకట నరసయ్య, తాళ్లూరి రాములు, తదితరులు ఉన్నారు.

## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 04 అక్షరం న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే లిరోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారుశనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జనరేటర్, పేయింగ్ రూమ్స్, ఏ.ఆర్.టి సెంటర్, ప్రసూతి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరు చేసామని, వీటిని నిర్మాణాలు పూర్తవుతున్న దృష్ట్యా ఈ సేవలు ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవల వివరాలను తెలుసుకున్న కలెక్టర్ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికంగా ప్రసవాలు జరగాలని, రోగులకు అవసరమైన సర్జరీలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం లోని సింగరేణి మెడికల్ కాలేజ్ నిర్వహణకు సంబంధించి సమీక్షించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, డిసిహెచ్ఓ ఎస్.శ్రీధర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, సింగరేణి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి


**ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన ..**



**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురా%శీ% రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వరరావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు, సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని.. అభయామిచ్చారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డా నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారుడు రోహిత్‌ను అభినందించిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ..



**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్ శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27నుండి 30వ తారీకు వరకు జరిగిన ఉత్తరప్రదేశ్, మధుర లో టెన్నిస్ క్రికెట్ అండర్ 19, జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచినందుకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా అభినందినించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన మానసికో ల్లాసము , ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఈరోజులలో పోటీలో గెలవడం అంటే మాములు విషయం కాదని, క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్పసాధ్యపడదని, ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి స్ఫూర్తి గా తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు బద్దల శేఖర్ రబ్బానీ పాషా, అంబటిపూడి వెంకటయ్య, రాయల నాగ శంకర్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, సీతారామాంజనేయశర్మ, మేకల లక్ష్మీనారాయణ, మల్లికార్జున్ తిరపయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి..

**నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో కేరళ హెల్త్ పాలసీ తీసుకొని రావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, మరియు సిపిఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రయివేటు ఆసుపత్రి అధిక బిల్లులపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి వైద్యం అనేది ప్రజలకు అందరికీ ఒక హక్కుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులో బిపి షుగర్ వచ్చినప్పుడు వచ్చే హెల్త్ సమస్యలపై ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ ఫిజియోథెరపీ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ రావళ్ళ రంజిత్, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ రేష్మా దుర్గా , డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి రాజేష్, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, ఎం సుబ్బారావు , %ాఖ% అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, శివనారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, పి వాసు , స్వామి, జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం, పి.నాగేశ్వరరావు , పి గుమ్మడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం..



**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : కొత్త కలెక్టరేట్ ధర్నా చౌక్ నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని గత కొన్ని రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు మద్దతు తెలుపుతూ మాట్లాడారు . వారి న్యాయబద్ధమైన కోరికలు సమాన పనికి సమాన వేతనం ,లేదా పే స్కేల్ అయినా చేయాలి లేదా క్రమబద్ధీకరణ చేయడం , ఆరోగ్య బీమా , ఉద్యోగ భద్రత వంటివి కల్పించమంటున్నారు గానీ ,గొంతెమ్మ కోరికలు ఏమి కోరట్లేదని అన్నారు . 2023లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పిసీసీ ప్రెసిడెంట్ గా ఉండి మా గవర్నమెంట్ అధికారంలోకి వస్తే టీ తాగే లోపల సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నది మీరే కదా, మీరు ఇచ్చిన హామీలను మీరే నెరవేర్చకపోతే ఎలా ,వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ట్రైబల్ వెల్ఫేర్ వారు 20 రోజులు సమ్మె చేస్తే సీతక్క వాళ్లకి క్రమబద్ధీకరణ చేపించారు. . ఆశా వర్కర్లు సమ్మె చేస్తే వారి జీతాలు పెంచారు . సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చమని అంటుంటే, ఎందుకు నెరవేర్చట్లేదు, వీళ్లేం పాపం చేశారు అని ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో కరువైన విద్యాబోధన..

**సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి...**

**కేజీబీవీ లో చదివే పేద, మధ్యతరగతి**

**విద్యార్థులకు నష్టం జరగకుండా సమయానుకూలంగా విద్యను అందించాలి..**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**



**ఖమ్మం /తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

కేజీబీవీ పాఠశాలలో విద్యను బోధించే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెతో విద్యాబోధన కరువైందని, వెంటనే ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించి కేజీబీవీ లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా సమయానుకూలంగా విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్ చేశారు.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం నగరం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో నగర నాయకులు వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యాబోధన కరువైందని, ఎస్ఎస్ఎ ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వారి డిమాండ్లకు పరిష్కారం చూపి కేజీబీవీ పాఠశాలలో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో డబ్బు కట్టి చదువించుకోలేకనే కేజీబీవీ పాఠశాలలో తలిదండ్రులు తమ విద్యార్థులను చేరుస్తున్నారని అన్నారు. ఏదో తాత్కాలిక పద్ధతిలో ప్రభుత్వ ఉపాధ్యాయులను పంపి పాఠాలు చెప్పిస్తున్నారు కానీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యను అందించడంలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు ఎస్ఎఫ్ఐ ప్రత్యక్ష పోరాటాలకు దిగుతోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు ఉదయ్, మనోజ్, త్రినాథ్, పూజ, సింధు, స్వాతి, నేహ, మహేష్, రమణ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలె జన్మదిన వేడుకలు




**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

ఎండపల్లి మండలం గుల్లకోట జడ్పి ఎచ్ ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి జిరామచంద్రం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రిభాయి పూలె జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు "మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందున పాఠశాల లో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా సావిత్రిభాయి పూలె జీవితం గురించి పిల్లలకు వివరించడం మరియు మహిళా ఉపాధ్యాయినులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినులు రాజ్యలక్ష్మి, సరస్వతి, శారద, ప్రసన్నదీపిక, జ్యోతి, సుధారాణి మిగతా ఉపాధ్యాయులు మునిందర్, నరసింహా చారి, శనిగెరపు రవి , శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రమేశ్, భూమేశ్, ప్రవీణ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరి 11 నుంచి 17 వరకు టి.సి.సి. పరీక్షల నిర్వహణ......

**- జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ**

**ఖమ్మం /తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

జనవరి 11 నుంచి 17 వరకు డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్, హయ్యర్ (టి.సి.సి.) కేటగిరీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష హాల్ టికెట్స్ పరీక్షకు కొద్దిరోజుల ముందు నుంచి వెబ్సైట్ నుంచి పొందాలని, అభ్యర్థులు తమ హాల్ టికెట్, పరీక్షల ఇతర వివరాలకు వెబ్ సైట్ www.bse.telangana.gov.inను చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీసీ కాలనీ లోని స్మశాన వాటికలో కనీస వసతులు ఏర్పాటు చేయాలి

- బోర్ కి హ్యాండిల్ ని బిగించాలి
- స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలి



చొప్పదండి /కరీంనగర్,జనవరి 04( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని బీసీ కాలనీ లో గల స్మశాన వాటికలో కనీస వసతులు ఏర్పాటు చేయాలనీ కోరుతూ కాలనీ వాసులు శనివారం రోజున చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు కు వినతిపత్రం అందించారు. అదే విదంగా స్మశాన వాటికలో బోర్ కి హ్యాండిల్ ని బిగించాలని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని కూడా వినతిపత్రం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మారంపెల్లి నాగభూషణం,దండే సురేష్ దూస శంకరయ్య,, సామల గౌరయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.వీరి వెంట బీఆర్ఎస్ నాయకుడు దండే కృష్ణ వున్నారు.

## ఆర్నకొండ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ

**నోముల రాజయ్య పల్లి కేంద్రం లో జరిగిన కార్యక్రమం**



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 04 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని ఆర్నకొండ గ్రామం లోని నోముల రాజయ్య పల్లి ప్రాంతం లో గల అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం రోజున శుక్రవారం సభ ని నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ లింగ వివక్షత, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్, ఆరోగ్య మహిళా కార్యక్రమం గూర్చి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయురాలు వసంత,ఆశా కార్యకర్త, అంగన్వాడీ టీచర్ సరోజ, ఆయా, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మెగా కంపెనీలో భారీ దొంగతనం

చొప్పదండి/ కరీంనగర్, జనవరి 04 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామ శివారు లో గల మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ లో 21,54,000 రూపాయల విలువ గల సింగిల్ కోర్ రాగి వైర్లు, రాగి బస్ బార్లు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని, ఇట్టి విషయం పై శనివారం రోజున రోజున ఎలక్ట్రో మెకానికల్ మేనేజర్ నేనావత్ గోపాల్ ఫిర్యాదు మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గొల్లపల్లి అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి పోలీసులు తెలిపారు.

## సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకం

- ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్ ఆవిష్కరణ
- ఆవిష్కరించిన పొదెం వీరయ్య, డా.తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 4 /అక్షరం న్యూస్ : సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకమని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావులు ఉ ద్ఘాటించారు. శనివారం ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకుని వస్తూ సమస్యల పరిష్కారానికై కృషి చేయడానికి అలుపెరగని పోరాటం చేసేది జర్నలిస్టులేనని కొనియాడారు. అటువంటి జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, డబుల్ బెడ్ రూంలు, తదితర సంక్షేమ పథకాలు వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2025 ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, ఈ సంవత్సరంలో జర్నలిస్టులందరూ సుఖసంతోషాలతో ఉంటూ ప్రజల సమస్య పరిష్కారానికి మరింత కృషి చేసి వారి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బీ.వీ. రమణారెడ్డి, ఉపాధ్యక్షులు సోముల గిరిప్రసాద్, కోశాధికారి వై.దుర్గాప్రసాదొడ్డి, కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి కృష్ణ, విజ్జిగిరి రాజా కిరణ్, సొల్లేటి శ్రీశ్రీ, భూక్య రంజిత్, ఎలక్ట్రానిక్ మీడియా నుండి కిరణ్ , అఖిల్ , ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రహదారి భద్రతా వారోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 4/ అక్షరం న్యూస్ : రవాణా శాఖ, భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆద్వర్యం లొ,జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2025 సందర్బముగా సంగం వెంకట పుల్లయ్య , ఎం వి ఐ ఆద్వర్యంలొ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలొ ప్రదానోపాధ్యాయురాలు రమ సమక్షంలొ ఇంపాక్ట్ సంస్ద మోటివేషనల్ స్పీకర్ జవ్వాది వేంకటేశ్వర బాబు చే విద్యార్దినులకు రోడ్డు ప్రయాణ భద్రత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించ బడినది.రోడ్ ప్రమాదమనగా ఏమిటి? ప్రమాదాలు ఎలా జరుగుతాయి? ప్రమాదాలలొ రకములు, ప్రమాదములకు హేతువులు, సిగ్నల్ లైట్లు పనిచేసేవిధానము, రోడ్డు పైన వేసే లైన్ల వివరాలు, ఉపయోగాలు, రోడ్డు పక్కన ఎర్పాటు చేసే సైన్ బోర్డుల రకాలు, వాటి ఉపయోగాలు, మానవ తప్పిదాలైన మద్యం సెవించి వాహనం నడపటం, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనం నడపటము, హెల్మెట్ లేకుండా నడపటము, సీటు బెల్టు లేకుండా నడపటము, రాంగ్ రూట్ లోప్రయాణము చేయడము, రాంగ్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయడం వలన కలిగే నష్టాలు, వాహనం సిగ్నల్స్ వాడటం వలన ఉపయోగాలు తెలియజేయడమైనది.

అదే విధంగా ఎం వి ఐ మాట్లాడుతూ.. ప్రమాద రహిత భారతదేశంగా తీర్చిదిద్దడానికి... ఇంటి నుంచి బయటకు వెళ్ళేది, క్షేమంగా మళ్ళీ ఇంటికి తిరిగి రావడానికె అనిమరువకండి, రోడ్డు ప్రమాదం అనేది దేవుడిచ్చిన పాపం కాదు, మానవుడు చేసుకున్న పాపం, అని తెలియ జేశారు. విధ్యార్ధినులు నేర్చుకున్న విషయాలను ఆచరిస్తూ, ఇంటిలో బందువులకు, మిత్రులకు తెలియజెయాలని కోరినారు.సుమారు 200 మంది విధ్యార్ధినులు, ఉపాద్యాయినిలు పాల్గొనినారు

## జిసిసి కార్మికులసమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తాం..

- సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు.
- 4వ రోజు సమ్మెను ప్రారంభించిన ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 4/ అక్షరం న్యూస్ : జిసిసి కార్మికులు సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు పట్టణ నాయకులు బండారు శరత్ బాబు హెచ్చరించారు. నాలుగో రోజు సమ్మె శిబిరాన్ని ప్రముఖ వ్యాపారవేత్త లయన్ పల్లంటి దేశప్ప పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ బిసిసి కార్మికుల ఎగుమతులు దిగుమతులు రేకులకు సంబంధించిన ఒప్పందాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజన సహకార సంస్థ ద్వారా సివిల్ సప్లై అందించు ధాన్యం అన్ని రేషన్ షాపులకు చేరవేసే కార్మికులకు చెల్లించాల్సిన ఎగుమతి దిగుమతి రేట్లు ఒప్పందం ప్రకారం ఇవ్వకుండా అధికారులు మేన మీసాలు లెక్కపెడుతున్నారని విమర్శించారు. తక్షణమే జిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని, జీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా అన్ని రంగాల కార్మికులను కూడగడతామని హెచ్చరించారు. ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప సమ్మెను ప్రారంభించి కార్మికులకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి నకిరేకంటి నాగరాజులు పాల్గొనగా, జిసిసి కార్మికులు ప్రసాదు, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య, పాండు, మోహన్, రవి, వీర్రాజు తదితరులు దీక్షలో కూర్చున్నారు.

## కొలిమికుంట అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ కార్యక్రమం

చొప్పదండి /కరీంనగర్,జనవరి 04(అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామం లోని మొదటి అంగన్వాడీ కేంద్రం లో శు క్రవారం సభ నిర్వహించారు . దీనికి ఏసిడిపిఓ సంయుక్త రాణి హాజరు అయినారు.మహిళలు అందరికీ ఆరోగ్యము గురించి, పిల్లల బరువు తక్కువ పిల్లల గురించి,తీవ్ర ద్రుష్టి లోపం గల పిల్లల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో లో అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం.....!



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 4/ అక్షరం న్యూస్ : పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలోని ప్రజలు మరోసారి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు అండగా నిలిచారు. వివరాలు కెళ్తే పట్టణ పరిధిలోని నాలుగో వార్డ్ మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు తమ నివాస గృహాల వద్ద పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుడు పూజారి శ్రీనివాస్ అనారోగ్య బారిన పడిన విషయాన్ని తెలుసుకొని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 12,500 కార్మికుడు అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ అనునిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కరోనా సమయంలో కూడా పంచాయతీ కార్మికులకు ఆర్థిక సహకారాన్ని అందించామని అదేవిధంగా తర్వాత కాలంలో కూడా పంచాయతీ కార్మికులకు అనేక రూపాలలో సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు. కార్మికుడైన పూజ శ్రీనివాస్ అనారోగ్య భారీన పడిన విషయాన్ని అభివృద్ధి కమిటీ సభ్యులు దృష్టికి తీసుకుని వెంటనే అందరూ స్వచ్ఛందంగా సహాయం అందించేందుకు ముందుకు వచ్చారని భవిష్యత్తులో కూడా ఈ వార్డు కమిటీ ఇదే ఐక్యతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐడియా రవికుమార్ గంగిరెడ్డి రమణారెడ్డి పి వరబాబు కే మల్లేశ్వరరావు ఆర్ రాముడు సిహెచ్ మధుసూదన్ రావు సిహెచ్ ప్రసాద్ సిహెచ్ తేజస్విని వనమా వీరభద్రరావు ఎస్డి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీని నియమించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 4 /అక్షరం న్యూస్ : ప్రజాసేవకులు డా. తెల్లం వెంకటరావు సూచనలమేరకు భద్రాచలం పట్టణంలోని ప్రముఖ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయ కమిటీ చైర్మన్'గాశ్రీ గూడూరి వివివి సుదర్శన్ రావుని ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్లుగా..చుక్కా సుధాకర్ ,చేగొండి శ్రీనివాస్ ,చుక్కా సతీష్ కుమార్ ,బచ్చు సాగర్ ,పరిసె రాఘవరావు ,ముత్యాల వెంకటరమణ లను నియమిస్తూ, ఆలయ ప్రాంగణంలో ఆ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు పొందుకునేలా కొత్తగా దేవుని సేవలో నిమగ్నమయ్యేందుకు కొలువుదీరిన నూతన సభ్యులతో ప్రమాణం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలోస్థానిక మండల నాయకులు రత్నం రమాకాంత్,బొంబోతుల రాజీవ్,కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెళ్ళ తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్,ఎండి నవాబ్, చింతాడి చిట్టిబాబు, నర్రా రాము,భీమవరపు వెంకటరెడ్డి, రామకృష్ణ , పుల్లారావు, కృష్ణార్జున రావు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, ప్రవీణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 4/ అక్షరం న్యూస్ : టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డేక్కా నరసింహారావు, జనరల్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భద్రాచలం నందు పదవి బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎందరో భద్రాచలం నందు ప్రాథమికంగా ఉద్యోగం పొంది నేడు కేంద్ర స్థాయిలో మహోన్నతమైన అధికారులుగా తమ అధికారాలను నిర్వహిస్తున్నారని, భద్రాచలం రాముల వారి సన్నిధిలో ఉద్యోగం చేయటం పూర్వజన్మ సుకృతం అని, ఎఎస్పీ తెలియజేశారు, ఈ సందర్భంగా ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగం చేయటం తన అదృష్టంగా భావిస్తున్నానని, అటు ప్రజలకి ఇటు ఉద్యోగస్తులకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడతానని తెలుపుతూ టిఎన్జీవోస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు అపర్ణ నాలుగ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా బాలకృష్ణ వెంకటరమణ అంజిబాబు హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన పరిస్థితిలలో ఫైర్ సిబ్బంది సేవలు మరవలేనివి : మంత్రి శ్రీధర్ బాబు





**ఫైర్ డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్ లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్: ఫైర్ సిబ్బంది సేవలు ఎంతో కీలకమైనవని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి తెలంగాణ ఫైర్ డైరెక్టర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రయినింగ్ ఇన్స్టిట్యూట్ లో పస్సింగ్ అవుట్ పెరేడ్‌కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు, హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫైర్ సిబ్బంది అగ్నిమాపక శాఖలో కీలకంగా వ్యవహరిస్తారని అన్నారు. ప్రమాదకరమైన పరిస్థితిలలో ఫైర్ సిబ్బంది సేవలు మరువలేనివని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా 196 మంది ఫైర్ సిబంది డ్రైవర్స్, ఆపరేటర్స్ మొదటి బ్యాచ్ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. మొదటి బ్యాచ్ ఫైర్ సిబ్బంది కి కుటుంబ సభ్యులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రంలో రాజేరేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ , ఎమ్మెల్సీ దయానంద్ , హెూమ్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్త , డీజీ. నాగి రెడ్డి , చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ , మాజీ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, ఎ. ఎం. సి. చైర్మన్ కోట వేణు గౌడ్ , గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్



తలారి మల్లేష్ ముదిరాజ్ మరియు ఫైర్ సర్వీస్ ఉద్యోగులు, ఫైర్ సర్వీస్ ఉద్యోగులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## శబరిమలైకు తరలి వెళ్లిన నార్సింగి అయ్యప్ప స్వాములు

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్:

అయ్యప్ప స్వామి ఆశీస్సులు అయ్యప్ప మాలదారుల అందరిపై ఉండాలని గురుస్వామి జల్లి వెంకటేష్ అన్నారు. గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి అయ్యప్ప స్వాములు ఇరుముడితో శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జల్లి వెంకటేష్ మాట్లాడుతూ..నలభై ఒక్క రోజులపాటు దీక్షలో పాటించిన కఠోర నియమాల పరమార్థమేమిటో పెద్దపాదంలో ఒక్కొక్కటిగా బోధపడుతుంటుందన్నారు.

అయ్యప్ప స్వాములు స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకొని రావాలని ఆకాంక్షించారు.

# ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం

తిరుమల,జనవరి4అక్షరం న్యూస్:

ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు.

ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.

# హైడ్రా మరో కీలక నిర్ణయం

**సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్**

హైదరాబాద్, జనవరి 4 అక్షరం న్యూస్:

హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నా 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 04(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో భీమదేవరపల్లి మండలంలోని వంగర పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 10 వ తరగతి విద్యార్థిని కె. సింధు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా తెలిపారు. ఈనెల 21 న రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ పోటీలను హైదరాబాదులో నిర్వహించనున్నారు.

## జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ప్రతి భ కనబరిచిన ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థి




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 4/అక్షరం న్యూస్: జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను శనివారం కామారెడ్డి జిల్లాలో ని ఆర్కే డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాంఘిక శాస్త్రఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో ని ర్వహించిన. జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థి ద్వితీయ బహుమతిని సొంతం చేసుకుం దని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గాంధీ తెలిపారుత్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి సో షల్ టాలెంట్ టెస్టులోను ఆమె పాల్గొంటుం దని తెలిపారు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందినందుకు పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్ ఉపాధ్యా యులు రాజశేఖర్ కార్తీక్ బల్వంత్ రావు లక్ష్మణ్ సింగ్ ప్రియదర్శిని వసంత్ ప్రభాకర్ ప్రదీప్ శివ భూమయ్య మధుసూదన్ తది తరులు ఆమెను అభినందించారు

## కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి స్వామి గౌడ్ డిమాండ్



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 04/ అక్షరం న్యూస్:

కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ కార్మికులకు మద్దతు తెలిపారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. కార్మికులు రాష్ట్రంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడం బాధాకరమని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. దీంతోపాటు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్, మున్సిపల్ అధ్యక్షులు నాగరాజు, రాము యాదవ్, కార్పొరేటర్లు రవీందర్ రెడ్డి, నాగుల నరేందర్, గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షులు సురేష్, నవీన్, కోశాధికారి నరేందర్, సిహెచ్ వెంకటేష్, జగన్ మోహన్ రావు, మల్లేష్, సుభాష్, రామాంజనేయులు, శ్రీధర్, ట్రోఫిక్, కృష్ణ, సిహెచ్ రాము, లక్ష్మీనారాయణ, నరసింహా, మున్సిపాలిటీ జనార్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, మహిపాల్, హైమద్, శ్రీధర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# చిత్రోదయం

## హృతిక్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్..!




ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

## త్రివిక్రమ్‌తో తరువాత ఆ దర్శకుడితో అల్లుఅర్జున్..?



పుష్ప-2'తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్ట్స్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు 'దేవర-2' ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

## టీవీలో నాన్నను చూసి ఎగ్జైట్ అయిన క్లీంకార



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార తన నాన్నని తొలిసారి టీవీలో చూసి ఎగ్జైట్ అయ్యింది. ఈ విషయాన్ని ఉపాసన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. రామ్ చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన ఆస్కార్ విన్నింగ్ చిత్రం ఆర్ఆర్ఆర్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మేకింగ్‌కి సంబంధించి రీసెంట్‌గా డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్: బిహైండ్ బియాండ్ అంటూ ఈ డాక్యుమెంటరీ రాగా.. ప్రస్తుతం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీని చూస్తున్న ఉపాసన అందులో రామ్ చరణ్ రావడంతో అక్కడే ఉన్న క్లీంకారను ఎవరని అడుగుతుంది. తొలిసారి నాన్నని టీవీలో చూడడంతో ఎగ్జైట్ అయ్యింది క్లీంకార. రామ్ చరణ్ నీ గురించి చాలా గర్వంగా ఉంది. గేమ్ చేంజర్ కోసం క్లీంకారతో పాటు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అంటూ ఉపాసన రాసుకొచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది నా డ్రీమ్ : మీనాక్షి చౌదరి





'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.

## నాకు మీ సపోర్టు కావాలి : అగ్ర నిర్మాత నాగవంశీ




టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహరాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకొచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.

## శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్

### లడ్డూ తింటున్న ఫొటోలు వైరల్



అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళుతుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.



## బ్రిటీష్ అవార్డులకు భారతీయ సినిమా




భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వాహకులు. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసలు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.

## టెస్టుల్లో రిషబ్ పంత్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ

**రెండో భారత ఆటగాడిగా రికార్డు**



సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ఐదో టెస్టులో రిషబ్ పంత్ తుఫాన్ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సిడ్నీ టెస్ట్‌లో భారత ఆటగాడు చేసిన రెండో ఫాస్టెస్ట్ టెస్ట్ హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. 14వ ఓవర్ తొలి బంతికి విరాట్ కోహ్లీని ఔట్ చేసిన స్కాట్ బోలాండ్.. రెండో బంతిని లెంగ్త్‌లో వేసాడు. పంత్ ఏ మాత్రం ఆలోచించకుండా మిడాన్ మీదుగా సిక్సర్ తరలించాడు. ఈ షాట్‌కు బోలాండ్‌తో పాటు ఆసీస్ ఆటగాళ్లు, కామెంటేటర్లు అవాక్కయ్యారు. 'అద్భుతం.. వాటే ప్లేయర్. ఏ గుండెరా అది'అంటూ కామెంటేటర్లు తమ వ్యాఖ్యానంతో పంత్‌ను ప్రశంసించారు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విరాట్ కోహ్లీ ఔటయ్యాడనే భయం లేకుండా పంత్ దూకుడుగా ఆడటం చూసి అవాక్కవుతున్నారు.వెబ్‌స్టర్ వేసిన 18వ ఓవర్‌లో హ్యాట్రిక్ బౌండరీలు సాధించిన పంత్.. అతని మరుసటి ఓవర్‌లో ఓ భారీ సిక్సర్‌తో బౌండరీ బాదాడు. మిచెల్ స్టార్క్ వేసిన 22వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదిన పంత్ 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 98 బంతులాడి 40 పరుగులే చేసిన పంత్.. తాజా ఇన్నింగ్స్‌లో మాత్రం మరో లెవెల్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు. పంత్ బ్యాటింగ్ చూస్తుంటే.. తనదైన శైలిలో ఆడుతానని టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి పర్మీషన్ తెచ్చుకున్నట్లు అనిపిస్తోంది. పంత్ కేవలం 29 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. గతంలో 2022లో శ్రీలంకపై 28 బంతుల్లో రిషబ్ పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇది ఆస్ట్రేలియాలో విజిటింగ్ బ్యాటర్ చేసిన అత్యంత వేగవంతమైన అర్ధశతకంగా నిలిచింది. ఇంగ్లండ్‌కు చెందిన జాన్ బ్రౌన్ (1895), రాయ్ ఫ్రెడరిక్స్ (1975) లు గతంలో 33 బంతుల్లో ఈ రికార్డును కలిగి ఉన్నారు. వికెట్ కీపర్ కం బ్యాటర్ రిషబ్ పంత్ ఆసీస్ బౌలర్ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో తన ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. ఇదే క్రమంలో వచ్చిన ప్రతీ బంతిపై ప్రతాపం చూపించిన రిషబ్ పంత్.. తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు.

## రిటైర్మెంట్ ఆలోచనే లేదు

**నన్నెవ్వరూ తప్పించలేదు**

**టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వివరణ**



ఆస్ట్రేలియాతో ఐదో టెస్ట్‌కు దూరంగా ఉండటంపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. తనను ఎవరూ తుది జట్టు నుంచి తప్పించలేదని, తానే స్వయంగా తప్పుకున్నానని స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ ఆలోచనే లేదన్నాడు. ల్యాప్ టాప్ ఉన్న బయటి వ్యక్తులు, కామెంటేటర్లు తన రిటైర్మెంట్‌ను నిర్ణయించలేరన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఐదో టెస్ట్ నుంచి రోహిత్ శర్మ తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌కు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మ తప్పుకోవడంతో అతని కెరీర్ ముగిసిందని, రిటైర్మెంట్ ప్రకటించేందుకు సిద్దమయ్యాడనే వార్తలు వచ్చాయి. రెండో రోజు ఆటలో భాగంగా రోహిత్ శర్మ.. అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన రిటైర్మెంట్ గురించి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించాడు. 'ఈ మ్యాచ్‌కు దూరమైనంత మాత్రానా రిటైర్మెంట్ ప్రకటిస్తానని కాదు. సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరంగా ఉండాలనుకోవడం లేదు. కానీ బ్యాట్‌తో పరుగులు చేయలేకపోతున్నాను. అందుకే ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాను. నేను పరుగులు చేయడానికి మరో 2 నెలలా? లేదా 5 నెలలా? సమయం పడుతుందా? అని గ్యారెంటీ ఇవ్వలేను.నేను ఇప్పటికే చాలా క్రికెట్ చూశాను. ప్రతి నిమిషం, ప్రతి సెకను, రోజువారీ జీవితంలో మార్పు ఉంటుంది. పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని నేను నమ్ముతాను. కానీ అదే సమయంలో నేను కూడా వాస్తవికంగా ఉండాలి. కామెంటరీ బాక్స్‌లో కూర్చున్న వ్యక్తులు లేదా ల్యాప్‌టాప్‌లో కథనాలు రాసేవారు నా జీవితం ఎలా సాగుతుందో నిర్ణయించలేరు. నేను సుదీర్ఘకాలంగా క్రికెట్ ఆడుతున్నాను. నేను ఎప్పుడూ ఆడుతాను, ఎప్పుడు కెప్టెన్‌గా ఉంటాను, ఎప్పుడు తప్పుకుంటాను అనే విషయాన్ని ఎవరూ నిర్ణయించలేరు. నాకు కాస్త తెలివి ఉంది. పరిణితి కలిగిన వ్యక్తిని. ఇద్దరు పిల్లల తండ్రిని. నాకు బుర్ర ఉంది. నా జీవితంలో ఏం కావాలో నాకు తెలుసు.'అని రోహిత్ విమర్శకులపై అసహనం వ్యక్తం చేశాడు. ఇక సిడ్నీ టెస్ట్ నుంచి విశ్రాంతి ఇచ్చారా? తప్పించారా? మీరే తప్పుకున్నారా? అని హోస్ట్ ప్రశ్నించగా.. ఈ మూడు కాదని రోహిత్ బదులిచ్చాడు. తనని ఎవరూ తప్పించలేదని, తానే తప్పుకున్నానని తెలిపాడు. 'ఈ మూడు కాదు. నేనే తప్పుకున్నాను. సెలెక్టర్లు, కోచ్‌లకు నేనే సమాచారమిచ్చాను. నా బ్యాట్ నుంచి పరుగులు రావడం లేదు. ఈ మ్యాచ్‌కు నేను దూరంగా ఉంటానని చెప్పాను. ఇది చాలా ముఖ్యమైన మ్యాచ్. నేను ఫామ్‌లో లేను. మనకు ఫామ్‌లో ఉన్న ఆటగాడు అవసరం. బ్యాటింగ్ ఆర్డర్ గొప్ప ఫామ్‌లో లేదు. కాబట్టి నేను తప్పుకోవడమే ఉత్తమమని కోచ్, సెలెక్టర్లకు వివరించాను.'అని రోహిత్ శర్మ తెలిపాడు.

# రెండో ఇన్నింగ్స్‌లోనూ అదేతీరు..

- చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడని భారత ఆటగాళ్లు
- విధ్వంసకర హాఫ్ సెంచరీ చేసిన రిషభ్ పంత్
- భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లకు 141 పరుగులు
- తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 181 ఆలౌట్
- రాణించిన సిరాజ్, ప్రసిధ్ కృష్ణ



ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ టీమిండియా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీతో టీమిండియాను ఆదుకున్నాడు. పంత్ మినహా మరే బ్యాటర్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 32 ఓవర్లలో 6 వికెట్లకు 141 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర జడేజా(8 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(6 బ్యాటింగ్) ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్(4/42) నాలుగు వికెట్లతో భారత పతనాన్ని శాసించగా.. ప్యాట్ కమిన్స్ , బ్యూ వెబెస్టర్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 145 పరుగులకు చేరింది. ఆసీస్ ముందు 250 ప్లస్ టార్గెట్ పెడితే భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తుంది. లేదంటే మరో ఘోర పరాజయం తప్పదు. 4 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లోనే నాలుగు బౌండరీలతో దూకుడు కనబర్చాడు. కేఎల్ రాహుల్ కూడా తనదైన శైలిలో బ్యాటింగ్ చేయడంతో వేగంగా పరుగులు వచ్చాయి. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. స్కాట్ బోలాండ్‌ను రంగంలోకి దింపాడు. అతను అద్భుతమైన బౌలింగ్‌తో వరుస ఓవర్లలో కేఎల్ రాహుల్(13), యశస్వి జైస్వాల్(22)లను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 42 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(6) మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీకి వెనుదిరిగాడు. కోహ్లీ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన పంత్.. తొలి బంతినే సిక్సర్‌గా తరలించాడు. ధాటిగా ఆడే క్రమంలో శుభ్‌మన్ గిల్(13) వెబ్‌స్టర్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గిల్ ఔటైనా.. జడేజా సాయంతో పంత్ చెలరేగాడు. వరుస బౌండరీలతో పాటు భారీ సిక్సర్లతో ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. పంత్ విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా స్కోర్ బోర్డ్ వేగంగా పరుగెత్తింది. ఈ క్రమంలో స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్స్ బాదిన పంత్ 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా అతను అదే జోరు కనబర్చాడు. ప్రమాదకరంగా మారిన పంత్‌ను ఔట్ చేసేందుకు కమిన్సే రంగంలోకి దిగాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీతో బోల్తా కొట్టించాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 46 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి(4) మరోసారి నిరాశపర్చాడు. సుందర్‌తో కలిసి జడేజా మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు. అంతకుముందు 9/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకు ఆలౌటైంది. బ్యూ వెబ్‌స్టర్(105 బంతుల్లో 5 ఫోర్లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(57 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/51), ప్రసిధ్ కృష్ణ(3/42)లతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా(2/33), నితీష్ కుమార్ రెడ్డి(2/32) రెండేసి వికెట్లు పడగొట్టారు. గాయంతో బుమ్రా మధ్యలోనే వెనుదిరిగినా.. సిరాజ్, ప్రసిధ్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. అయితే కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా మైదానాన్ని వీడడంతో టీమ్ ఇండియా శిబిరంతో పాటు అభిమానుల్లో ఆందోళన నెలకొంది. బుమ్రా తీవ్రంగా గాయపడ్డాడని, అందుకే అత్యవసరంగా మైదానాన్ని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించి ఓ పెద్ద అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు జస్ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లోని ప్రతి ఇన్నింగ్స్‌లో బుమ్రా తన బౌలింగ్‌తో తనదైన ముద్ర వేశాడు. అలాగే కీలక సమయంలో పరుగులు చేసి టీమిండియా బ్యాటింగ్ కు అండగా నిలిచాడు. అయితే సిడ్నీ టెస్ట్ మ్యాచ్ రెండో రోజు బుమ్రా 10 ఓవర్లు బౌలింగ్ చేసి 1 వికెట్ తీశాడు. అయితే ఆ తర్వాత బాధతో మైదానం వీడాల్సి వచ్చింది. మూడో రోజు బుమ్రా ఆడడంపై ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అప్డేట్ ఇచ్చాడు. బుమ్రా వెన్ను సమస్యతో బాధపడుతున్నాడని, వైద్య బృందం అతనిని పరిశీలిస్తోందన్నాడు. ఇదిలా ఉంటే బుమ్రా మూడో రోజు ఆడతాడా లేదా? క్రికెట్ అభిమానులకు ఇదే ప్రశ్న. అయితే దీనికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. మూడో రోజు ఉదయమే దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంటామని టీమిండియా మేనేజ్‌మెంట్ తెలిపింది. కాగా బీజీటీ సిరీస్‌లో టీమిండియా 1-2తో వెనుకంజలో ఉంది. అందువల్ల సిరీస్ సమం కావాలంటే టీమ్‌ఇండియా ఐదో మ్యాచ్‌లో గెలవడం తప్పనిసరి. అందుకే అందరి దృష్టి బుమ్రాపైనే ఉంది.

# బుమ్రాకు జరిమానా పడే ఛాన్స్



మెల్‌బోర్న్ టెస్టు సందర్భంగా భారత జట్టు వెటరన్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి ఐసీసీ జరిమానా విధించిన సంగతి తెలిసిందే. సామ్ కాన్‌స్టాస్‌కు గట్టిగా భుజాన్ని తగిలించిన విషయంపై కోహ్లీ మ్యాచ్ ఫీజులో 20 శాతం తీసివేశారు. తాజాగా మరో టీమిండియా స్టార్ ప్లేయర్‌పైనా ఐసీసీ జరిమానా విధించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. భారత జట్టు అత్యంత డేంజరస్, విజయవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై కూడా అలాంటి ముప్పు పొంచి ఉంది. కాన్స్టాస్‌తో బుమ్రా వాగ్వాదానికి దిగినప్పటికీ, అతనికి జరిమానా విధించడం వెనుక కారణం వేరే ఉంది. నిజానికి, అతను భారత ఇన్నింగ్స్‌లో వాషింగ్టన్ సుందర్‌ను అవుట్ చేసినందుకు అంపైరింగ్‌పైనే ప్రశ్నలు లేవనెత్తాడు. దీంతో ఐసీసీ ఈ తప్పుకు శిక్షను విధించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఐసీసీ నిబంధనల ప్రకారం అంపైర్లపై చర్యలు తీసుకునేందుకు కొన్ని హక్కులు కల్పించారు. ఒక ఆటగాడు ఇలాంటి చర్యకు పాల్పడితే, అది సహించలేనిదని వారు భావిస్తే, వారు చర్య తీసుకోవచ్చు. దీని కింద లెవల్ 1, లెవల్ 2, లెవల్ 3, లెవల్ 4 తప్పులుగా విభజించుకునే ఛాన్స్ ఉంది.. బుమ్రా లేవనెత్తిన ప్రశ్నలు లెవల్ 1 నేరం కిందకు వస్తాయి. ఆటగాళ్ళు ఏదైనా చెప్పడం ద్వారా లేదా ఏదైనా చర్య ద్వారా అంపైర్ నిర్ణయంతో తమ అసమ్మతిని వ్యక్తం చేస్తే, వారు దోషులుగా పరిగణించబడతారు. వాషింగ్టన్ సుందర్‌కు థర్డ్ అంపైర్ ఔట్ ఇచ్చిన తర్వాత బుమ్రా కూడా 'గత గేమ్‌లో స్నికో‌తో ఔట్ కాలేదని, ఇప్పుడు ఔట్ చేస్తున్నానంటూ చెప్పుకొచ్చాడు. అయితే, అంపైర్లు దీనిని ఎలా చూస్తారు? జరిమానా విధిస్తారా లేదా అనేది ఇప్పుడు చూడాలి. టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో కష్ట సమయాల్లో ఉన్నప్పుడు, జట్టుకు వాషింగ్టన్ సుందర్ చాలా అవసరం. అయితే, సుందర్ వివాదాస్పద నిర్ణయానికి గురయ్యాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ వేసిన బంతికి సుందర్ వికెట్ కీపర్ అలెక్స్ కారీకి క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత, ఆన్ ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో, ఆస్ట్రేలియా డీఆర్ఎస్ ను ఉపయోగించింది. విషయం టీవీ అంపైర్‌కు చేరింది. స్నికో మీటర్‌లో కదలిక కనిపించింది. అయితే ఫ్రేమ్ మారిన వెంటనే టచ్ ఏం కనిపించలేదు. అంటే, కచ్చితమైన ఆధారాలు లేనప్పటికీ, థర్డ్ అంపైర్ ఆన్-ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని మార్చి అతడిని ఔట్ చేశాడు. దీనికి ముందు, మెల్‌బోర్న్ టెస్టులో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ వికెట్‌పై సందడి నెలకొంది. అతని విషయంలో స్నికో మీటర్‌పై కదలిక లేనప్పటికీ నిర్ణయం మార్చడంపై వివాదం నెలకొంది. పెర్త్ టెస్టులో కేఎల్ రాహుల్ థర్డ్ అంపైర్ వివాదాస్పద నిర్ణయానికి గురయ్యాడు.

# తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు..

**చరిత్ర సృష్టించిన యశస్వి జైస్వాల్**

టీమిండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ 4 బౌండరీలు బాది 16 పరుగులు పిండుకున్నాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో భారత బ్యాటర్ చేసిన అత్యధిక పరుగులు ఇవే. ఈ క్రమంలోనే అతను వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అధిగమించాడు. 2005లో కోల్‌కతా టెస్ట్‌లో సెహ్వాగ్ తొలి ఓవర్‌లో 13 పరుగులు చేశాడు. 2023లో నాగ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కమిన్స్ వేసిన తొలి ఓవర్‌లో రోహిత్ 13 పరుగులే చేసి సెహ్వాగ్ రికార్డ్ సమం చేశాడు. తాజా మ్యాచ్‌లో యశస్వి ఈ ఇద్దర్నీ అధిగమించాడు. స్టార్క్ వేసిన తొలి బంతిని డాట్ చేసిన యశస్వి జైస్వాల్.. షార్ట్ పిచ్‌గా వచ్చిన రెండో బంతిని స్లిప్ కార్డన్ మీదుగా బౌండరీ తరలించాడు. మూడో బంతిని కూడా స్టార్క్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ బౌండరీ కొట్టాడు. నాలుగో బంతిని లేట్ కట్‌తో బౌండరీగా తరలించాడు. హ్యాట్రిక్ బౌండరీల తర్వాత డాట్ బాల్ ఆడిన యశస్వి.. చివరి బంతిని కూడా బౌండరీ కొట్టి 16 పరుగులు పిండుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. యితే ఈ జోరును యశస్వి జైస్వాల్(22) ఎక్కువ సేపు కొనసాగించలేకపోయాడు. స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్‌గా వెనుదిరిగాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి యశస్వి జైస్వాల్ తొలి వికెట్‌కు 42 పరుగులు జోడించాడు. కేఎల్ రాహుల్(13), శుభ్‌మన్ గిల్(13), విరాట్ కోహ్లీ(6), దారుణంగా విఫలమవ్వగా.. రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609